విశాలాంధ్ర గుంటూరు జిల్లా

విజ్ఞాన్స్‌లో ఘనంగా 'ట్రైన్ ది ట్రైనర్' వర్క్‌షాప్

విశాలాంధ్ర-గుంటూరు: విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఉమెన్ ఎంపవర్‌మెంట్ అండ్ డెవలప్‌మెంట్ సెల్(డబ్ల్యూఈడీసీ) ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించనున్న 'ట్రైన్ ది ట్రైనర్' అనే వర్క్‌షాప్‌ను శనివారం ఘనంగా ప్రారంభించారు. హైదరాబాద్‌లోని గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ సహకారంతో క్యాన్సర్‌పై అవగాహన, యంగ్ ఇండియా అమరావతి సహకారంతో జెండర్ సెన్సిటైజేషన్‌పై 150 మంది విద్యార్థులకు ట్రైనింగ్ ఇవ్వడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం. రెండు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని ముగించుకున్న ఈ విద్యార్థులందరూ పల్నాడు ప్రాంత ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు జెండర్ సెన్సిటైజేషన్, క్యాన్సర్‌పై అవగాహన కల్పించాలి. ముఖ్యఅతిథిగా హైదరాబాద్‌లోని యశోద హాస్పిటల్స్ సర్జికల్ అంకాలజిస్ట్, రోబోటిక్ సర్జన్ డాక్టర్ హరీష్ ఎస్.ఎల్ హాజరయ్యారు. అమరావతి చాప్టర్ యంగ్ ఇండియా చైర్ వందన వెలగపూడి, కో-చైర్ డాక్టర్ భవన్ చంద్, హారిక మన్నెం, బాలక్రిష్ణ చిట్టినేని తదితరులు పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు నిర్ణయం స్వాగతించదగినది

విశాలాంధ్ర-గుంటూరు: రాహుల్ గాంధీ కేసులో సుప్రీంకోర్టు నిర్ణయం స్వాగతించదగినదని నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం నేషనల్ వైస్ ఛైర్మన్ జమీల్ అహ్మద్ బేగ్ ఒక ప్రకటనలో అన్నారు. దీంతో బీజేపీ ప్రభుత్వ కుట్రలు చిత్తయ్యాయని తెలిపారు. కుట్ర పూరితంగా రాహుల్ గాంధీ ఎంపీ పదవిపై అనర్హత వేటు వేయడం, అధికారిక నివాసాన్ని ఖాళీ చేయించడం లాంటి దుర్మార్గమైన చర్యలకు బీజేపీ పూనుకొందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సత్యాన్వేషణలో సత్యమేవ జయతే సారాంశం మరోసారి ప్రతిధ్వనిస్తుందని, సత్యం అచంచలమైన స్వరం ఎన్నటికీ లొంగదని అన్నారు.

దుగ్గిరాలలో వ్యవసాయ కార్మిక సంఘం 22వ సభలు

విశాలాంధ్ర-దుగ్గిరాల: మంగళగిరి నియోజకవర్గంలో నీడలేని పేదలందరికీ ఇళ్ల స్థలము, సాగు భూములు పంపిణీ చేసి దానిలో వ్యవసాయ కార్మిక సంఘం ఎంతో కృషి చేసిందని జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి కాభోతు ఈశ్వరరావు అన్నారు. మండల కేంద్రమైన దుగ్గిరాల రైలుపేటలో ఆదివారం పసుపు అసోసియేషన్ హాల్ వద్ద 22వ వ్యవసాయ కార్మిక సంఘం మహాసభలు సభాధ్యక్షులు యార్లగడ్డ శివయ్య అధ్యక్షతన జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్నితిరుపతయ్య, సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య హాజరై ప్రసంగిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు జాలాది జూన్ బాబు, చిన్ని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

డబుల్ లేన్ రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలి

విశాలాంధ్ర-అమరావతి: అమరావతి-బెల్లంకొండ డబుల్ లేన్ రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అధికారులను ఆదేశించారు. అమరావతి మండలం జూపూడి, మునుగోడు మధ్యలో రూ.149 కోట్లతో జరుగుతున్న రోడ్డు పనులను శనివారం పరిశీలించారు. పనులు జరుగుతున్న తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. నాణ్యత విషయంలో రాజీ పడొద్దని సూచించారు. ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని.. వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

బుర్రిపాలెంలో కృష్ణ విగ్రహ ఆవిష్కరణ

విశాలాంధ్ర-తెనాలి: తెనాలి మండలం, బుర్రిపాలెంలో సూపర్ స్టార్ ఘట్టమనేని కృష్ణ విగ్రహ ఆవిష్కరణ జరిగింది. తెనాలి శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ సూపర్‌స్టార్ కృష్ణ నటనలోనే కాదు నిజ జీవితంలోను హీరోనేనని పొగిడారు. తెలుగు సినిమా ఈ స్థాయిలో ఉండడంలో కృష్ణ కీలకపాత్ర పోషించారని చెప్పారు. కృష్ణ కుటుంబ సభ్యులు, మంత్రి నాగార్జున, సినీ, రాజకీయ ప్రముఖులు పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

తల్లి పాలతోనే బిడ్డకు ఆరోగ్యం

విశాలాంధ్ర-తెనాలి: తల్లిపాలు బిడ్డకు ఆరోగ్యకరమని అవి ఎంతో శ్రేయస్కరమని డా.బిబిజాన్ చెప్పారు. తల్లి వారోత్సవాల్లో భాగంగా తెనాలిలో 7,8,9 వార్డులకు సంబంధించి గర్భవతులు, బాలింతలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి యేటా ఆగస్టు 1 నుంచి 7 తేదీ వరకు తల్లిపాలు వారోత్సవాలు నిర్వహిస్తామన్నారు. ఇందులో భాగంగా ఈ ఏడాది కూడా తల్లిపాలు వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు బిబిజాన్ తెలిపారు. పసిబిడ్డ పుట్టిన వెంటనే గంటలోపు తల్లిముర్రుపాలు పట్టించాలన్నారు. అంగన్‌వాడీ టీచరు, ఆశా వర్కర్లు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

టీడీపీ శ్రేణులపై రాళ్ల దాడిని ఖండిస్తున్నాం

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: పుంగనూరులో టీడీపీ అధినేత చంద్రబాబుపై దాడి చేయాలనే ఉద్దేశంతో టీడీపీ శ్రేణులపై వైసీపీ శ్రేణులు చేసిన రాళ్ళ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని జిల్లా టీడీపీ అధ్యక్షులు తెనాలి శ్రావణ్ కుమార్ శనివారం జిల్లా టీడీపీ కార్యాలయం నుంచి పత్రికా ప్రకటన విడుదల చేశారు. ప్రజాస్వామ్యంలో ఎవరు ఎక్కడైనా స్వేచ్ఛగా తిరిగే హక్కు ఉండగా, ఈ వైసీపీ ప్రభుత్వం రాజారెడ్డి రాజ్యాంగం అమలు చేస్తూ 40 ఏళ్ల రాజకీయ చరిత్ర కలిగిన చంద్రబాబు పర్యటన అడ్డుకోవడం పిరికి పందల చర్య అని, రేపు వచ్చేది టీడీపీ ప్రభుత్వమేనని దీనికి సహకరించిన ప్రతి ఒక్కరూ మూల్యం చెల్లించాల్సి వస్తుందన్నారు. దాడులకు పాల్పడిన వైసీపీ మూకలను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.

జీ తెలుగులో సరికొత్త షో

విశాలాంధ్ర-గుంటూరు: తెలుగు ప్రేక్షకులను అలరించేలా సరికొత్త కాన్సెప్ట్‌తో రియాలిటీ షోలను అందిస్తున్న జీ తెలుగు ఈ వారం నుంచి మరో సరికొత్త షోతో మీ ముందుకు రానుంది. తెలుగు ప్రేక్షకులను బుల్లితెర, వెండితెరపై అలరిస్తున్న తారలు తమ కుటుంబాలతో కలిసి సందడి చేయనున్న షో ఫ్యామిలీ నెం.1. ప్రముఖ యాంకర్ రవి, రోహిణి హోస్ట్ చేయనున్న ఈ షోలో ఎనిమిది సెలబ్రిటీ కుటుంబాలు పాల్గొననున్నాయి. ప్రేక్షకులకు అంతులేని వినోదాన్ని అందించడానికి సిద్ధమైన ఫ్యామిలీ నెం.1 ఆగస్టు 6న ప్రారంభమై ప్రతి ఆదివారం ఉదయం 11 గంటలకు జీ తెలుగులో ప్రసారం అవుతుంది. కామెడీ పంచులు, అదిరిపోయే టైమింగ్‌లతో తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకునే రవి, రోహిణి హోస్ట్ చేస్తున్న ఫ్యామిలీ నెం.1లో ఎనిమిది సెలబ్రిటీ ఫ్యామిలీస్ కలిసి కొన్ని ఛాలెంజింగ్ గేమ్స్‌లో తలపడనున్నాయి. ఈ కుటుంబాలు వారం వారం సరికొత్త టాస్క్‌లలో పాల్గొంటూ వినోదం పంచడంతోపాటు తమ జీవితాల్లోని ఒడిదొడుకులు, తాము ఎదుర్కొన్న పరిస్థితులు, సాధించిన విజయాలను ప్రేక్షకులతో పంచుకోనున్నాయి. ఈ ఆదివారం ప్రసారం కానున్న ఎపిసోడ్ ప్రేక్షకులకు మూడు గంటలపాటు వినోదం పంచనుంది.

చంద్రబాబు, కార్యకర్తలపై దాడిని ఖండిస్తున్నాం

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: పుంగనూరులో టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు, కార్యకర్తలపై రాళ్లతో పైసాచికంగా దాడి చేయడాన్ని టీడీపీ ఎస్సీసెల్ విభాగం తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామని ఎస్సీ సెల్ విభాగం అధ్యక్షులు దర్శనపు యాకోబు అన్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జ్ కోవెలమూడి రవీంద్ర (నాని) ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి మాట్లాడుతూ 2014లో జగన్మోహన్ రెడ్డి సంకల్ప పాదయాత్ర చేసినప్పుడు చంద్రబాబు అడ్డగించలేదు ఎందుకంటే ఆయన రాజ్యాంగం తెలిసిన నాయకుడని, అప్పట్లో తమ నాయకుడు కనుసైక చేసి ఉంటే జగన్ పాదయాత్ర చేసేవారా అని అన్నారు. చంద్రబాబు నాయుడు విజన్ ఉన్న నాయకుడని కొనియాడారు. ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పెరికల ఆరోగ్య రావు, కొదమల జీవన్, చాట్ల దానియేలు, ప్రతాప్ పాల్గొన్నారు.

'రాష్ట్రాన్ని కాపాడండి-దేశాన్ని రక్షించండి' నినాదంతో బస్సు యాత్ర

సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్

విశాలాంధ్ర-తుళ్లూరు: రాష్ట్రాన్ని కాపాడండి-దేశాన్ని రక్షించండి నినాదంతో సీపీఐ ఆధ్వర్యంలో ఈ నెల 17 నుంచి సెప్టెంబరు 6 వరకు రాష్ట్రవ్యాప్తంగా బస్సుయాత్ర నిర్వహిస్తున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్ వెల్లడించారు. శనివారం తుళ్లూరులో తాడికొండ నియోజకవర్గ కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జంగాల అజయ్ కుమార్ మాట్లాడుతూ కేంద్రంలో మోదీ, రాష్ట్రంలో జగన్ ప్రభుత్వాలు ప్రజావ్యతిరేక విధానాలు అనుసరిస్తున్నాయని విమర్శించారు. 2024లో మళ్లీ వారు అధికారంలోకి వస్తే విశాఖ ఉక్కు కనుమరుగవుతుందని అన్నారు. రాష్ట్ర రాజధాని నిర్మాణం, పరిశ్రమలు, అభివృద్ధికి సంబంధించిన అంశాలపై ప్రజల పక్షాన సీపీఐ పోరాడుతున్నట్లు తెలిపారు. 26 జిల్లాల్లో యాత్ర కొనసాగుతుందని, సెప్టెంబరు 6వ తేదీ తిరుపతి బహిరంగ సభతో ముగుస్తుందని వివరించారు. తుళ్లూరులో ఈ నెల 26న బహిరంగ సభ జరగనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాడికొండ నియోజకవర్గ కార్యదర్శి ముప్పాల శివశంకరరావు, రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పచ్చల శివాజీ, ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి జీవీ రాజు తదితరులు పాల్గొన్నారు.

7న జరిగే చలో విజయవాడ జయప్రదం చేయండి

విజయవాడలో ఈ నెల 7వ తేదిన జరగనున్న చలో విజయవాడ కార్యక్రమానికి సంబంధించి వాల్‌పోస్టర్‌ను తుళ్లూరు మండల కేంద్రంలో శనివారం సీపీఐ నేతలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గుంటూరు జిల్లా సీపీఐ కార్యదర్శి జంగాల అజయ్ కుమార్, రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పచ్చల శివాజీలు మాట్లాడుతూ విజయవాడ ధర్నాచౌక్ వద్ద జరుగు మహాధర్నా కార్యక్రమంలో రైతులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. సాగు చేస్తున్న ప్రతి రైతుకు ఎకరాకు తెలంగాణ తరహాలో రూ.10 వేలు సాయం రాష్ట్ర ప్రభుత్వం అందించాలని డిమాండ్ చేశారు. డాక్టర్ స్వామినాథన్ కమీషన్ సిఫార్సుల ప్రకారం(సీ2+50) మద్దతు ధరలు కల్పించి చట్టబద్ధత కల్పించాలన్నారు. పెరుగుతున్న ఉత్పత్తి ఖర్చులను దృష్టిలో పెట్టుకుని అన్ని రకాల విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, ఉపకరణాలను 90 శాతం సబ్సిడీతో అందించాలని కోరారు. వ్యవసాయ విద్యుత్ మోటార్లకు మీటర్లు బిగించాలనే ఆలోచనను ఉపసంహరించుకుని, ఉచిత విద్యుత్‌ను కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఐ నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి క్రిమినల్ కోడ్‌పై అవగాహనుండాలి

విశాలాంధ్ర-తాడేపల్లి: భారతదేశమంటేనే ఎన్నో మతాలు, విభిన్న ఆచారాలు, సాంప్రదాయాలు, భిన్నత్వాలకు నెలవు అని భారత ప్రభుత్వం తరుపు సుప్రీం కోర్టు న్యాయవాది ఆదిత్య భరత్ మనుభర్వాలా అన్నారు. సుప్రీం కోర్టులో యూనియన్ ఆఫ్ ఇండియా తరుపున న్యాయవాది, దేశంలోని అతి పిన్న వయస్కుడైన ప్రపంచ శాంతి రాయబారి అయిన ఆదిత్య భరత్ మనుభర్వాలా కేఎల్ డీమ్డ్ యూనివర్శిటీని శనివారం సందర్శించారు. న్యాయ శాస్త్ర విద్యార్థులకు ఉమ్మడి పౌర స్మృతి గురించి అవగాహన కల్పించారు. వర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి.పార్థ సారధివర్మ, ప్రో వైస్ ఛాన్సలర్లు డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, డాక్టర్ ఎస్.వెంకట్ రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, న్యాయ కళాశాల విభాగాధిపతి విజయసుధ, ఆచార్యులు డాక్టర్ పి.శైలజ, కామసాయి తదితరులు పాల్గొన్నారు.

సోమయ్య మాస్టర్ జీవితం ఆదర్శం

విశాలాంధ్ర-పొన్నూరు: ఉపాధ్యాయ వృత్తిని నిర్వహిస్తూ పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి పాటుపడిన ఆదర్శమూర్తి దాసరి సోమయ్య మాస్టారు అని గుంటూరు జిల్లా ప్రజా నాట్యమండలి అధ్యక్షుడు ఆరేటి రామారావు అన్నారు. శనివారం ఏఐటీయూసీ కార్యాలయంలో దాసరి సోమయ్య మాస్టర్ పదో వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం మాట్లాడారు. దాసరి సోమయ్య మాస్టర్ ఆనాడు స్వతంత్ర ఉద్యమం కొనసాగుతున్న నేపథ్యంలో గాంధీజీ పొన్నూరు ప్రాంతంలోని కట్టెంపూడిలో పర్యటించిన సందర్భంగా ఆయనతో పాటు పాల్గొన్నారని గుర్తుచేశారు. దాసరి మాస్టర్ చేసిన సేవలు పలువురు గుర్తు చేశారు. ఏఐటీయూసీ జిల్లా నాయకుడు గుంటూరు ఏడుకొండలు, ఆటో యూనియన్ అధ్యక్షుడు బండారు రామారావు, తిరుపతయ్య, ఎస్కే అజీమ్, రంగయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఉనికి కోసమే పుంగనూరు అల్లర్లు

విశాలాంధ్ర-పొన్నూరు: పుంగనూరులో టీడీపీ నాయకుల దాడి పక్క ప్లాన్ ప్రకారమే జరిగిందని పొన్నూరు ఎమ్మెల్యే కిలారి రోశయ్య ఆరోపించారు. శనివారం పొన్నూరు వైసీపీ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. చంద్రబాబుకి అనుమతి ఇచ్చిన రూట్లో కాకుండా కావాలనే రూట్ మ్యాప్ మార్చుకొని పుంగనూరులో ప్రవేశించి ఉద్దేశపూర్వకంగా దాడికి యత్నించి భయానక విధ్వంసం సృష్టించిన చంద్రబాబుపై చర్యలు తీసుకోవాలన్నారు. జగనన్న సురక్ష ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాదిమందికి 11 రకాల ఉచిత సేవలు అందించడంతో పాటు వారికి లబ్ధి చేకూర్చిన ఘనత దేశ చరిత్రలో సీఎం జగన్మోహన్ రెడ్డి దేనని అన్నారు. శనివారం పొన్నూరు వైసిపి పార్టీ కార్యాలయంలో జరిగిన జగనన్న సురక్ష సక్సెస్ మీట్‌లో మాట్లాడారు.

యువత క్రీడలపై ఆసక్తి కనపరచాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం: నేటి యువత క్రీడల పట్ల ఆసక్తి కనపరచాలని అంతర్జాతీయ క్రికెటర్ అంబటి రాయుడు పేర్కొన్నారు. శనివారం గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఉన్న అంజుమన్ స్కూల్ విద్యార్థులకు బేసిక్ స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక వికాసాన్ని, ఆరోగ్యాన్ని కలిగిస్తుందన్నారు. క్రీడాకారులు ఆ దేశ ఔనత్యాన్ని చాటుతారన్నారు. తూర్పు నియోజకవర్గ వైసీపీ మహిళానేత నూరిఫాతిమా మాట్లాడుతూ క్రీడలకు అధిక ప్రాధాన్యత నిస్తున్న ప్రభుత్వం జగన్ ప్రభుత్వ మన్నారు. అంజు మాన్ కమిటీ అధ్యక్షులు కర్నుమ, 13వ వార్డు కార్పొరేటర్ సంకూరి శ్రీనివాస్, 15వ వార్డు కార్పొరేటర్ రామనబోయిన అజయ్ యాదవ్, 12వ వార్డు ప్రెసిడెంట్ సలీమ్ భాయ్ పాల్గొన్నారు.

పెండింగ్ ఇంక్రిమెంట్లు రిలీజ్ చేయాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం: ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీలో పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు రెండు పెండింగ్ ఇంక్రిమెంట్లను తక్షణమే రిలీజ్ చేయాలని ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఎంప్లాయిస్ యూనియన్ (హెచ్-110)రాష్ట్ర కో-ఆర్డినేటర్, జిల్లా అధ్యక్షులు కోటి రత్నం డిమాండ్ చేశారు. శనివారం జిల్లా మెడికల్ అండ్ హెల్త్ కార్యాలయం నందు జిల్లా టీబీ, లెప్రసీ ఎయిడ్స్ కంట్రోల్ ఆఫీసర్ డాక్టర్ బి. సుబ్బారావుకు యూనియన్ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కోట రత్నం మాట్లాడుతూ జాతీయ, రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ మండలి అధికారులు ప్రతి సంవత్సరము ఇంక్రిమెంట్ మంజూరు చేసే వారని, గత రెండు సంవత్సరాల (2022-23, 2023-2024) ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన ఇంక్రిమెంట్లను ఇవ్వలేదని ఆవేదన వ్యక్తంచేశారు. అధికారులు వారికి కావాల్సిన పనిని మాత్రం ఉద్యోగులను ఒత్తిడి చేసి పని చేయించుకుంటున్నారు గానీ ఉద్యోగుల గ్రీవెన్స్‌ను పరిష్కరించటం లేదన్నారు. ఇప్పటికైనా వెంటనే నిధులు మంజూరు చేయాలని, లేని పక్షంలో విడతల వారీగా ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటాలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జ్యోతుల వీరాస్వామి, రాష్ట్ర మహిళా నాయకురాలు ఎ.స్వర్ణలత, జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ షేక్ సైదావలి, జిల్లా వైస్ ప్రెసిడెంట్ రామకృష్ణ, ట్రెజరర్ రేవతి, జిల్లా జాయింట్ సెక్రెటరీ భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నేడు సీపీఐ నియోజకవర్గ సమితి సమావేశం

విశాలాంధ్ర-పెదకూరపాడు: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాల్ని ఎండగడుతూ భవిష్యత్తు కార్యక్రమాలపై రూపకల్పన చేసినందుకు ఈనెల 6వ తేదీన ఉదయం 10 గంటలకు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పెద్దకూరపాడు నియోజకవర్గ సమితి సమావేశం అమరావతిలోని సిపిఐ కార్యాలయంలో జరుగుతుందని పెదకూరపాడు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో అన్ని రంగాలలో కుంటుపడుతున్న అభివృద్ధిని సక్రమమైన మార్గాలలో నడిపించేందుకు ప్రజా పోరాటాలే శరణ్యమని అన్నారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా పల్నాడు జిల్లా సిపిఐ కార్యదర్శి ఏ మారుతి వరప్రసాద్, సహాయ కార్యదర్శులు కాసా రాంబాబు, షేక్ హుస్సేన్, జిల్లా ప్రజానాట్యమండలి కార్యదర్శి బైరపట్నం రామకృష్ణ తదితరులు హాజరవుతున్న ఈ సమావేశానికి సభ్యులు సకాలంలో హాజరుకావాలని శ్రీనివాసరావు కోరారు.

లోకేష్‌కి అదనపు భద్రత కల్పించాలి : సాయికృష్ణ

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ గుంటూరు జిల్లాలో యువగళం పాదయాత్రగా పర్యటిస్తున్న నేపథ్యంలో లోకేష్‌కి ప్రత్యేక బలగాలతో అదనపు భద్రత కల్పించాలని కోరుతూ జిల్లా తెలుగు యువత అధ్యక్షులు రావిపాటి సాయికృష్ణ ఆధ్వర్యంలో శనివారం జిల్లా ఎస్పి కార్యాలయంలో జిల్లా అడిషనల్ ఎస్పికి మెమొరాండం సమర్పించారు. సాయికృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న అల్లర్లు, శాంతిభద్రతల సమస్యల నేపథ్యంలో లోకేష్‌కి జెడ్ క్యాటగిరి భద్రతకు డీజీపీ ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు మాచర్ల.

O.S NO : 394/2022

కనమర్లపూడి వెంకటనారాయణ - వాది.

వర్సెస్,

ఎరబోతు నరసింహారావు - ప్రతివాది.

To,

ప్రతివాది : ఎరబోతు నరసింహారావు తండ్రి యల్లయ్య, వెలగా చెట్టు వీధి, డోర్ నెం : 24-10-49, ఆర్. అగ్రహారం, గుంటూరు టౌన్, గుంటూరు జిల్లా.

వాది మీరు వ్రాయించి ఇచ్చిన అగ్రిమెంటును రిజిస్ట్రేషన్ చేయమని కోరుతూ మీపై, పై నంబరు దావా వేయగా, మీ నోటీసు నిమిత్తం **ది.25-8-2023** కి వాయిదా వేసి యున్నారు. కావున సదరు తేదీన, ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో మీరు స్వయంగా గాని వకీలు గారి ద్వారా గాని శ్రీ కోర్టు వారి ముందు హాజరై, మీ అభ్యంతరములు తెలుపుకొనవలెను. లేనియెడల పై దావాను మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందు మూలంగా తెలియపరచడమైనది.

వాయిదా తేదీ : 25-08-2023.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

గాలిముట్టి పెద్దయ్య
వాది తరపు న్యాయవాది
పొదిలి, ప్రకాశం జిల్లా.
సెల్ నెం. 8341066684.

CHANGE OF NAME

I, **ARUNA KUMARI**, Spouse of **No.4482280P**, Rank: HAV, **KORE VENKATA RAMESH,** R/o. D.No.88-1-88/4, 1st Lane, Durga Nagar, Chuttugunta, opp: KKR Theatre, Guntur, Guntur District, A.P. - 522004, have changed my name from **ARUNA KUMARI** to **KORE ARUNA KUMARI** vide affidavit dated 05-08-2023 before the Notary. Henceforth I will be called as **KORE ARUNA KUMARI** for all purposes.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో మాచర్ల

ఐ.ఎ నెం. 1463/2022, ఓ.ఎస్ నెం : 394/2022.

కనమర్లపూడి వెంకట నారాయణ - పిటీషనరు/వాది.

వర్సెస్,

ఎరబోతు నరసింహారావు - రెస్పాండెంట్/ ప్రతివాది.

To,

రెస్పాండెంట్ : ఎరబోతు నరసింహారావు, తండ్రి యల్లయ్య, వెలగా చెట్టు వీధి, డోర్ నెం : 24-10-49, ఆర్. అగ్రహారం, గుంటూరు టౌన్, గుంటూరు జిల్లా.

పిటీషనరు మీరు వ్రాయించి ఇచ్చిన అగ్రిమెంటును రిజిస్టర్ చేయమని కోరుతూ మీపై, పై నంబరు పిటీషను వేయగా, మీ నోటీసు నిమిత్తం **తేదీ.25-8-2023** కి వాయిదా వేసి యున్నారు. కావున సదరు తేదీన **ఉదయం10:30గంటలకు** మీరు స్వయంగా గాని, వకీలు గారి ద్వారా గాని పై కోర్టు వారి ముందు హాజరై మీ అభ్యంతరములు తెలుపుకొనవలెను. లేనియెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందు మూలంగా తెలియపరచడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేదీ : 25-8-2023.

గాలి ముట్టి పెద్దయ్య,
వాది తరపు న్యాయవాది
పొదిలి, ప్రకాశం జిల్లా.
సెల్ : 8341066684.

బహిరంగ ప్రకటన

నాక్లయింటు అయిన AADHAR Housing Finance Limited, Guntur బ్రాంచ్ వారి సూచనలమేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా, దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి సయ్యద్ మూషా & సయ్యద్ మహమ్మద్ గార్లకు దఖలు దస్తావేజు నెం. 3309/2014 యస్.ఆర్.ఓ.గుంటూరు ద్వారా ఫజూలున్నీసా బేగం గారి వలన సంక్రమించినది. సదరు ఆస్తికి చెందిన లింకు దస్తావేజుసు అయిన విక్రయ దస్తావేజు నెం.12241/2011 & 5668/2002 యస్.ఆర్.ఓ.గుంటూరు గల డాక్యుమెంట్లు పోయినవని దొరక లేదని తెలిపియున్నారు. కావున ఎవరికైనా పోయిన దస్తావేజుపై గాని, షెడ్యూలు ఆస్తిపై గాని, మంజూరు చేసిన ఋణంపై గాని ఎవరికైననూ ఏవిధమైన అభ్యంతరములు, క్లయిములు, సెక్యూరిటీలు, హక్కులు వగైరాలు వున్నచో 10 రోజుల లోపు వ్రాతపూర్వ కంగా ఈక్రింది అడ్రస్‌కు తెలియజేయవలెనని గడువులోపల ఎటువంటి క్లయిములు తెలియజేయనిచో నిష్పేచిఆస్తిగా భావించి లోను మంజూరు చేయ బడునని మరియు గడువు అనంతరము వచ్చు ఆక్షేపణలు వగైరాలు నాక్లయింటు హక్కులను బైండు చేయజాలవు.

షెడ్యూలు:గుంటూరు డి॥&సబ్.డి॥, జి.యం.సి. లిమిట్స్, గుంటూరు గ్రామ డి.నెం.1207/బి5లో చ.గ. 138 1/2లు స్థలమునకు హద్దులు. **తూర్పు:** అ.24లు వెడల్పు రోడ్డు, అ.22-3లు, **దక్షిణం:** యం. అమర్‌నాద్ గారి ఆస్తి, అ.56లు, **పడమర:** అబ్దుల్ సత్తార్ గారి స్థలం, అ.22-3లు, **ఉత్తరం:** అ.6లు వెడల్పు సదవ, అ.56లు.

K.N.M. KISHORE, Advocate
3/2 Brundavan Gardens, Guntur. Cell :98485 70106.

బహిరంగ ప్రకటన

నాక్లయింటు అయిన గుంటూరుజిల్లా, తాడికొండ(మం), లాం గ్రామ కాపురస్తులు మేజనరావు సూర్యనారాయణ, తండ్రి. శ్రీనివాసరావు గారి వలన సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా, నాక్లయింటు మేజనరావు సూర్యనారాయణ గారి పేరిటకి ది.21-05-1996న దఖలు దస్తావేజు నెం.877/1996 యస్.ఆర్.ఓ తాడికొండగా, రిజిస్టర్ కాబడిన దఖలు దస్తావేజు రీత్యా నాక్లయింటుకు సంక్రమించి ఆయన స్వాధీన హక్కు భుక్తములలో వుండివున్నది. అట్టి ఆస్తికి చెందిన ఒరిజినల్ డాక్యుమెంటును ది.25-07-2023న తాడికొండలో మార్కెట్ వ్యాల్యూ సర్టిఫికేట్ కొరకు తీసుకొని వెళ్ళి అక్కడ జిరాక్స్ తీయించుకొని రిజిస్ట్రారు ఆఫీసుకు వెళ్ళి బయటకు వచ్చి చూసుకొనగా సదరు బండి కవరులో వుంచిన పైతెలిపిన ఒరిజినల్ దఖలు దస్తావేజు పోయినది. ఆ చుట్టుపక్కల ఎంత వెతికినను మరియు విచారించిననూ దొరకలేదు. కావున సదరు ఒరిజినల్ దస్తావేజు ఎవరికైన దొరికినయెడల నాకుగాని,నా క్లయింటుకు గాని అందజేసిన వారికి తగిన బహుమతి ఇవ్వబడును.అట్లు కాక సదరు దస్తావేజును ఉపయోగించి ఏవిధమైన అన్యాక్రాంతములు జరిపినయెడల మాక్లయింటు తీసుకొను చట్టపరమైన సివిల్ & క్రిమినల్ చర్యలకు బాధ్యులు కాగలరని తెలియజేయటమైనది.

షెడ్యూలు:గుంటూరు డి॥, తాడికొండ సబ్.డి॥ & (మం), లాం గ్రామం డి.నెం.318/1బి లో య.0-75సెంట్ల భూమికి హద్దులు. **తూర్పు:** రాయపూడి జయమ్మ భూమి, **దక్షిణం:** షేక్. సబీనాబి భూమి, **పడమర:** కొల్లికొండ కోటేశ్వరరావు భూమి, **ఉత్తరం:** మేజనరావు కోటమ్మ భూమి.

K.N.M. KISHORE, Advocate
3/2 Brundavan Gardens, Guntur. Cell :98485 70106.

ఉత్తమ ప్రైవేట్ లెక్చరర్స్, ఉపాధ్యాయుల ఎంపికకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర-గుంటూరు: రాష్ట్రంలో నూతనంగా ఆవిర్భవించిన 'సమైక్య ప్రైవేట్ లెక్చరర్స్, టీచర్స్ ఆర్గనైజేషన్' ఆధ్వర్యంలో సెప్టెంబరులో నిర్వహించనున్న ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రైవేట్ కళాశాలలు, పాఠశాలల నుంచి జిల్లా, రాష్ట్ర స్థాయి ఉత్తమ అధ్యాపకులు ఉపాధ్యాయుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ఆ సంస్థ గౌరవ చైర్మన్, ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు, అధ్యక్షులు డాక్టర్ పి.నాగయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్తమ లెక్చరర్, టీచర్స్ ఎంపిక ప్రక్రియకు సంబంధించి విధివిధానాలను ఎమ్మెల్సీ లక్ష్మణరావు అధ్యక్షతన ఒక జూరీ కమిటీ ఏర్పాటైందని సభ్యులుగా గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల సంఘాలైన అపుస్మా నుంచి కాటూరి వెంకటేశ్వరరావు, అప్స ఆర్గనైజేషన్ నుంచి మేకల రవీంద్రబాబు, ఆంధ్ర క్రైస్తవ విద్యా కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ పీఆర్ఎస్ అమృత వర్షిణిలను సభ్యులుగా నియమించామని చెప్పారు. దరఖాస్తులను ఈనెల 20వ తేదీలోగా ఆన్‌లైన్ ద్వారా 9949929674, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.సురేష్ 8466840040, కోఆర్డినేటర్ పి.శ్రీనివాసరెడ్డి 9490604729 ఫోన్ నెంబర్‌లకు వాట్సప్ ద్వారా పంపించాలని కోరారు. సెప్టెంబర్ 3న స్థానిక బ్రాడీపేట సీపీఎం కార్యాలయం, గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే గురుపూజోత్సవం సందర్భంగా ఉత్తమ లెక్చరర్స్, టీచర్లను నగదు పురస్కారంతోపాటు, శాలువా, మెమొంటోలతో సత్కరించనున్నట్లు తెలిపారు.

బ్రహ్మానందపురంలో రోడ్డు పనుల పరిశీలన

విశాలాంధ్ర-తాడేపల్లి: తాడేపల్లి బ్రహ్మానందపురంలో మసీద్ సెంటర్ వద్ద నుంచి రామయ్య కొట్టు వరకు సుమారు 400 మీటర్ల తార్ రోడ్ నిర్మాణ పనులకు సుమారు రూ.35 లక్షల ఖర్చవుతుందన్నారు. ఈ నిర్మాణ పనులను శనివారం ఎమ్మెల్యే ఆర్కే స్థానిక వైసీపీ నేతలతో పాటు కార్పొరేషన్ అధికారులతో కలిసి పరిశీలించారు. తారు రోడ్డు నిర్మాణ పనులను ఈ నెలాఖరికి పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్‌కు ఎమ్మెల్యే ఆర్కే సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు బుర్రముక్కు వేణుగోపాలస్వామి రెడ్డి, డేవిడ్ రాజు, దావీదు, డీఈ కృష్ణారెడ్డి, కార్పొరేషన్ అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.

7న సదస్సు జయప్రదం చేయండి

విశాలాంధ్ర-తాడేపల్లి: కొండవీటి వాగులో తూటి కాడ గుర్రపు డెక్క మేటలను తొలగించాలని కోరుతూ ఈనెల 7న ఉండవల్లి గుహల వద్ద జరిగే కొండవీటి వాగు ముంపు ప్రాంత రైతు సదస్సును జయప్రదం చేయాలని శనివారం పెనుమాకలో సమావేశం జరిగింది. తక్షణమే కొండవీటి వాగులోని పేరుకుపోయిన మేటలను ప్రవాహానికి ఆటంకంగా ఉన్న తూటి కాడ గుర్రపు డెక్కలను తక్షణమే తొలగించాలని ఈ సందర్భంగా పలు సంఘాల నాయకులు కోరారు. 7న ఉండవల్లి గుహల వద్ద జరుగు కొండవీటి వాగు ముంపు ప్రాంత రైతు సదస్సులో రైతులంతా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా రైతు సంఘం అధ్యక్షులు జొన్న శివశంకరరావు, జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు కళ్ళం రాజశేఖర్ రెడ్డి, రైతు సంఘం రాజధాని నేతలు ఈశ్వర్ రెడ్డి, ఎస్కే ఎర్ర ఫీరు సాంబిరెడ్డి, వీరాస్వామి పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన

విశాలాంధ్ర-తాడేపల్లి: మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని తాడేపల్లి బైపాస్ రోడ్డు వద్ద గల మదర్ థెరిస్సా కాలనీలో తారు రోడ్డు నిర్మాణ పనులను శనివారం కార్పొరేషన్ అధికారులతో కలిసి ఎమ్మెల్యే ఆర్కే పరిశీలించారు. ఈ తారు రోడ్డు సుమారు రూ.40 లక్షలతో 700 మీటర్ల పొడవుతో నిర్మిస్తున్నామన్నారు. ఈ నెల 10 నాటికి తారు రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేస్తామని కాంట్రాక్టర్ కార్పొరేషన్ అధికారులకు, ఎమ్మెల్యే ఆర్కేకు తెలిపారు. డీఈ కృష్ణారెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

కృష్ణా కెనాల్ ఫుడ్ కార్పొరేషన్ కార్యాలయం సందర్శన

విశాలాంధ్ర-తాడేపల్లి: ఎంటీఎంసీ పరిధిలోని తాడేపల్లి కృష్ణా కెనాల్ జంక్షన్ వద్ద ఉన్న ఫుడ్ కార్పొరేషన్ ఇండియా కార్యాలయాన్ని శనివారం టీడీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు అమరారెడ్డి నగర్ కాలనీ వాసులతో కలసి సందర్శించారు. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అధికారులతో వెంకట్రావు మాట్లాడుతూ పురుగుల బెడద ఎక్కువగా ఉందని చెప్పారు. స్పందించిన అధికారులు గోడౌన్ షటర్లు తెరవకుండా ఉంచుతామని, పురుగులు వస్తున్నాయో లేదో చెప్పాలన్నారు. షట్టర్లు వేసినప్పటికీ పురుగులు వస్తూ ఉంటే తక్షణ చర్యలు చేపడుతామని తెలిపారు. టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి ధారదాసు, అద్దంకి మురళి, కోయగూర మల్లేశ్వరరావు, నాగేశ్వరరావు, నక్క నవీన్ రాజా, విమల్, బూదాల రమేష్, ఎస్కే అమీర్, అమరారెడ్డి నగర్ మహిళలు పాల్గొన్నారు.

మూడు రోజుల సదస్సు విజయవంతం

విశాలాంధ్ర-గుంటూరు: వైఎస్సార్ ఇంటలెక్చువల్ ఫోరం, అవర్ స్టేట్ అవర్ లీడర్ ఆధ్వర్యంలో రాయలసీమలోని వివిధ ప్రాంతాల్లో 'సుపరిపాలన దిశగా ఆంధ్రప్రదేశ్ రూపాంతరం' అనే అంశంపై మూడు రోజుల పాటు నిర్వహించిన సదస్సులు విజయవంతంగా ముగిసినట్లు ఫోరం వ్యవస్థాపకులు జి.శాంతమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా సదస్సులకు ముఖ్యఅతిథిగా ఏపీ మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు హాజరైనట్లు చెప్పారు.

ప్రకటన

ఫారం నెం.యుఆర్‌సి.2

యాక్ట్ లోని చాప్టర్ XXI యొక్క పార్ట్-1 క్రింద రిజిస్ట్రేషన్ కొరకు ఇవ్వబడుచున్న నోటీసు ప్రచురణ (కంపెనీల చట్టం, 2013 లోని 374(బి) సెక్షన్ మరియు కంపెనీల రూల్స్ 2014 రిజిస్టర్ చేయడానికి అధీకృతం చేయబడ్డ యొక్క రూల్ 4(1) అనుసరించి)

1. కంపెనీల చట్టం 2013 యొక్క సెక్షన్ 366 లోని సబ్ సెక్షన్(2)ను అనుసరించి శ్రీ భ్రమర ఇన్‌ఫ్రా అను ఒక భాగస్వామ్య సంస్థను కంపెనీల చట్టం 2013 యొక్క చాప్టర్ XXI యొక్క పార్ట్-1 క్రింద ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీగా (కంపెనీ లిమిటెడ్ బై షేర్స్) రిజిస్టర్ చేయవలసిందిగా, ఆఫీస్ ఆఫ్ ది రిజిస్ట్రార్ ఆఫ్ కాంపెనీస్, సెంట్రల్ రిజిస్ట్రేషన్ సెంటర్(సిఆర్‌సి) మనేసార్, ప్లాట్ నెం.6,7,8, సెక్టార్ 5, ఐయమ్‌టి మనేసార్, గుర్గాన్ జిల్లా(హర్యానా), హర్యానా-122050, ఇండియా వారికి పూర్వము నోటీసు 30 రోజులకు ముందుగా, ఇక్కడ నుండి 15 రోజుల తరువాత దరఖాస్తు చేయబడుతున్నదని ఇందుమూలముగా నోటీసు ఇవ్వబడుచున్నది.

2. ప్రతిపాదిత కంపెనీ ప్రధాన అంశాలు ఈ విధంగా : ఎ) కంపెనీ యాక్ట్, 2013 యొక్క చాప్టర్ XXI లో పార్ట్1 లోని నిబంధనల ప్రకారం ఎపియస్‌యఫ్‌సి భవన్, ఆర్‌యస్ నెం.141, ఇండస్ట్రియల్ పార్క్, ఎపిసిపిడిసియల్ సబ్‌స్టేషన్ ప్రక్కన, గోరంట్ల, గుంటూరు-522034, ఆంధ్రప్రదేశ్ వద్ద కార్యాలయము కలిగిన శ్రీ భ్రమర ఇన్‌ఫ్రా సంస్థకి సంబంధించిన అన్ని ఆస్తులు మరియు ఋణములతో సహా ప్రస్తుత వ్యాపారమును స్వాధీన పరచుకొనుట.
బి) భాగస్వామ్య వ్యాపార కార్యకలాపాలు కొనసాగించడానికి వెంచర్లు వేయడం/ అభివృద్ధి చేయడం, ఫ్లాట్ల విక్రయం, ప్రాజెక్ట్ నిర్వహణ, అమలు మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధి, రెసిడెన్షియల్ అంతటా విస్తరించి ఉన్న పోర్ట్ ఫోలియోను నిర్వహించడానికి, ఇది కాకుండా రెసిడెన్షియల్ ఫ్లాట్‌లు/ అపార్ట్‌మెంట్‌లు మరియు స్వతంత్ర గృహాలు మరియు అన్ని రకాల నిర్మాణ పనులకు బిల్డర్‌లు, సివిల్ వర్క్స్ కాంట్రాక్టర్‌లుగా వ్యవహరించడం మరియు వాటికి సంబంధించిన అన్ని ఇతర వ్యాపారాలు చేయడం.

3. ఉద్దేశింపబడుచున్న ఈ కంపెనీ యొక్క మెమోరాండమ్ మరియు ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్ కాపీలను ఎపియస్‌యఫ్‌సి భవన్, ఆర్‌యస్ నెం.141, ఇండస్ట్రియల్ పార్క్, ఎపిసిపిడిసియల్ సబ్‌స్టేషన్ ప్రక్కన, గోరంట్ల, గుంటూరు-522034, ఆంధ్రప్రదేశ్ వద్ద చూడవచ్చు.

4. ఈ సంస్థ యొక్క వ్యాపార కార్యకలాపాలు నిర్వహించడాన్ని కంపెనీ ద్వారా చేస్తున్న ఈ దరఖాస్తు ఎవరికైనా ఏ విధమైన అభ్యంతరాలు ఉన్న యెడల ఆఫీస్ ఆఫ్ ది రిజిస్ట్రార్ ఆఫ్ కాంపెనీస్, సెంట్రల్ రిజిస్ట్రేషన్ సెంటర్(సిఆర్‌సి) మనేసార్, ప్లాట్ నెం.6,7,8, సెక్టార్ 5, ఐయమ్‌టి మనేసార్, గుర్గాన్ జిల్లా(హర్యానా), హర్యానా-122050, ఇండియా వారి కార్యాలయానికి పంపిస్తూ, నకలును మా కంపెనీ రిజిస్టర్డ్ ఆఫీస్‌కు ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 21 రోజులలోగా పంపించవలసినదిగా కోరుచున్నాము.

ప్రదేశం : గుంటూరు
తేది : 05-08-2023

శ్రీ భ్రమర ఇన్‌ఫ్రా
సం/- గల్లా రామచంద్రరావు, మేనేజింగ్ పార్టనర్

విశాలాంధ్ర
పల్నాడు జిల్లా

కేంద్ర ప్రభుత్వ కుట్రలను ఎండగట్టాలి

విశాలాంధ్ర-దాచేపల్లి: కేంద్ర ప్రభుత్వం, మోదీ కుట్రలను ఎండగట్టాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కాసా రాంబాబు పిలుపునిచ్చారు. పల్నాడు జిల్లాలో గత రెండు రోజుల పాటు జరుగుతున్న ప్రచారజాత శనివారం నారాయణపురం చేరుకుంది. ఈ సందర్భంగా సీపీఐ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ పతాకాన్ని కాసా ఆవిష్కరించారు. కాసా రాంబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ప్రజల ఆస్తులయిన ప్రభుత్వరంగ సంస్థలను కార్పొరేట్ కంపెనీలకు విదేశీ బహుళజాతి సంస్థలకు కారుచౌకగా అమ్మి వేయడాన్ని నిరసిస్తూ కార్మికులు దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను 4 కోడ్‌లుగా మార్చి కార్మిక హక్కులను నిర్వీర్యం చేయడానికి కేంద్రం చేస్తున్న ప్రయత్నాలను తిప్పికొట్టడం కోసం అనేక ప్రభుత్వరంగ సంస్థలను వాటిలో ముఖ్యంగా మన రాష్ట్రంలో ఉన్నటువంటి ఏకైక భారీ పరిశ్రమ విశాఖ ఉక్కు పరిశ్రమను కారుచౌకగా అమ్మి వేయడాన్ని తీవ్రంగా నిరసిస్తూ లాభాలలో ఉన్నటువంటి రైల్వేలు, ఎల్‌ఐసీ, బొగ్గు గనులు, బ్యాంకులు, విద్యుత్తు, రవాణా రంగం, జాతీయ రహదారులు తదితర ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేట్‌పరం చేయడాన్ని నిరసిస్తూ క్విట్ ఇండియా డే సందర్భంగా విజయవాడలో 9వ తేదీ జరిగే శ్రామిక మహా గర్జన యావన్మంది కార్మికులు విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్, ఏఐటీయూసీ ఏరియా సీనియర్ నాయకులు వేముల వెంకట రెడ్డి, సీపీఐ మండల కార్యదర్శి కోమెరా వెంకట్రావు, సీనియర్ నాయకులు బుర్రి కృష్ణ రెడ్డి, తెలనాకుల సత్యనారాయణ, ఏఐటీయూసీ షేక్ గాలిషా, పి.కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు టేక్ హోమ్ రేషన్ పంపిణీ

విశాలాంధ్ర-ఈపూరు: మండలంలోని ఊడిజర్లలో గల అంగన్‌వాడీ కేంద్రంలో లబ్ధిదారులకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం కింద శనివారం టేక్ హోమ్ రేషన్ పంపిణీ చేశారు. సర్పంచ్ వెంకాయమ్మ చేతుల మీదుగా గర్భిణీలు బాలింతలకు బియ్యం, కందిపప్పు, నూనె, పాలు, గుడ్లు, రాగి పిండి, అటుకులు, చిక్కిలు, ఖర్జూరం, బెల్లం పంపిణీ చేశారు. ఊడిజర్ల పంచాయతీ పరిధిలోనే నాలుగు అంగన్‌వాడీ కేంద్రాల లబ్ధిదారులు సరకులను అందుకున్నారు. నేతలు మూలే అంకిరెడ్డి, యాతకుంట ఆదిరెడ్డి, కుమ్మిత శ్రీనివాసరెడ్డి, కాంద్రకొండ కోటేశ్వరరావు, మూలే కోటిరెడ్డి, అంగన్‌వాడీ కార్యకర్తలు మెట్టు శ్రీలక్ష్మి, లక్ష్మి, కమలి బాయి పాల్గొన్నారు.

ఇంటి వద్దకే పౌష్టికాహారం

విశాలాంధ్ర-పొన్నూరు: పొన్నూరు గర్భిణీలు, బాలింతలకు ఈ నెల నుంచి ఇంటి వద్దకే 11రకాల పౌష్టికాహారాన్ని సీఎం జగన్ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించటం సంతోషమని మామిళ్ళపల్లి సర్పంచ్ జాలాది యానాది రావు అన్నారు. మామిళ్ళపల్లిలోని అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం టీహెచ్‌ఆర్ కిట్లను అందించారు. ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

తల్లిపాల వారోత్సవాలపై అవగాహన

విశాలాంధ్ర-పొన్నూరు: మండలంలోని గొళ్లమూడిపాడులో శనివారం అంగన్‌వాడీ కేంద్రంలో జాతీయ తల్లిపాల వారోత్సవాల అవగాహన కార్యక్రమం జరిగింది. సెక్టార్ సూపర్‌వైజర్ ప్రేమలత మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలకు ఆమె అవగాహన కల్పిస్తూ బిడ్డ పుట్టగానే ముర్రుపాలు తప్పనిసరిగా తాగించాలని, అలాగే బాలింతలు రెండు సంవత్సరాల వయసు వరకు క్రమం తప్పకుండా పిల్లలకు పాలు తాగించాలన్నారు. తల్లిపాల వారోత్సవ విశిష్టతను వివరించారు.

కార్మిక సంఘాల మహాధర్నాను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పెదకూరపాడు: కార్మిక సంఘాల ఆధ్వర్యంలో 9న విజయవాడలో జరిగే కార్మిక సంఘాల మహాధర్నా జయప్రదం చేయాలని ఏఐటీయూసీ, సీఐటీయూ నేతలు హనుమంత్ రెడ్డి కోరారు. శనివారం పెద్దకూరపాడులో కార్మిక సంఘాల ప్రచార జీపు జాత పెదకూరపాడు మండలానికి చేరింది. ప్రచార జీపు జాతా బృందానికి మండల సీపీఐ ఆధ్వర్యంలో సీపీఐ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. రాంబాబు మాట్లాడుతూ మహాధర్నాను జయప్రదం చేయాలని కోరారు. అనంతరం సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కె.హనుమంత రెడ్డి, నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి మునుగోటి శ్రీనివాసరావులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జాన్ సైదా, ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు ఎస్‌కే సైదా, ఏఐటీయూసీ నాయకులు ఏసోబు రత్నబాబు పాల్గొన్నారు.

ఓటరు నమోదుపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-మేడికొండూరు: విశదల గ్రామ సమీపంలోని ఎన్నారై కళాశాలలో శనివారం ఓటర్ నమోదు అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడికొండూరు మండల డిప్యూటీ తహశీల్దార్ కె.శ్రీనివాస రావు హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటే ఆయుధమన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతి విద్యార్థి ఓటు నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. ఫామ్-6 ద్వారా కొత్త ఓట్లు నమోదు చేసుకోవచ్చని, మరణించిన వ్యక్తుల ఓట్లను ఫామ్-7 ద్వారా రద్దు చేసుకోవచ్చని, ప్రస్తుతం ఉన్న ఓట్లను ఫామ్-8 ద్వారా మార్పులు చేర్పులు చేసుకోవచ్చని వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ కోట శ్రీనివాస రావు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి విద్యార్థి ఓటు నమోదు చేసుకొని నిస్వార్థ పరిపాలన గల నాయకులను ఎన్నుకొని మంచి సమాజాన్ని నిర్మించాలని కోరారు కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

లోకేష్ పాదయాత్ర వివరాలు

విశాలాంధ్ర-కారంపూడి: నారా లోకేష్ యువగళం పాదయాత్ర వివరాలను మాచర్ల నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ జూలకంటి బ్రహ్మానందరెడ్డి విలేకరుల సమావేశంలో శనివారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ 6వ తేదీ ఆదివారం సాయంత్రం మాచర్ల నియోజకవర్గం కారంపూడి మండలంలోకి పాదయాత్ర ప్రవేశిస్తుందన్నారు. శ్రీచక్ర సిమెంట్ ఫ్యాక్టరీ వద్ద లోకేష్‌కు పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలుకుతారన్నారు. లోకేష్‌కు కారంపూడి తండా వద్ద రాత్రి బస ఏర్పాట్లు చేశామన్నారు. తిరిగి 7వ తేదీన సోమవారం ఉదయం పార్టీ నాయకులతో సమావేశమవుతారన్నారు. 7వ తేదీ మధ్యాహ్నం 3 గంటల నుండి పాదయాత్ర ప్రారంభించి కారంపూడిలోని వీర్లగుడి సెంటర్ నందు జరిగే బహిరంగలో పాల్గొంటారన్నారు. అక్కడి నుండి గురజాల నియోజకవర్గం పిడుగురాళ్ల మండలానికి పాదయాత్ర కొనసాగుతుందన్నారు. మాచర్ల నియోజకవర్గంలో ప్రజలకు, రైతులకు అవసరమైన విద్య, వైద్యం, నీటి సదుపాయాలు గురించి లోకేష్‌కు వివరిస్తామన్నారు. యువగళం పాదయాత్రలో ప్రజలు పాల్గొని విజవంతం చేయాలని కోరారు.

పత్తి పంటను పరిశీలించిన శాస్త్రవేత్తలు

విశాలాంధ్ర-ఫిరంగిపురం: మండలంలోని నుదురుపాడు గ్రామంలో రైతుల పత్తి పంట పొలాలను ఏరువాక కో-ఆర్డినేటర్ గంధం కిషోర్ సీనియర్ కీటక విభాగ శాస్త్రవేత్త నగేష్, జిల్లా వనరుల కేంద్ర వ్యవసాయ ఉప సంచాలకులు పెరవలి రామాంజనేయులు పంటలను పరిశీలించి రైతులకు తగిన సూచనలు, నివారణలపై సలహాలు అందించారని మండల వ్యవసాయాధికారి రమణకుమార్ శనివారం తెలియజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి షేక్. సుభాని, గ్రామ వ్యవసాయ సహాయకురాలు మల్లిక, రైతులు పాల్గొన్నారు.

జీతాల కోసం ఉపాధ్యాయుల నిరసన

విశాలాంధ్ర-కారంపూడి: ఉపాధ్యాయులకు జీతాలు అందించడంలో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ డిప్యూటీ తహసీల్దార్ కీర్తి సుధా స్రవంతికి ఏపిటియఫ్ శాఖ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని శనివారం అందించారు. ఈ సందర్భంగా కార్యాలయం వద్ద వారు మాట్లాడుతూ యాభై ఐదులేల మంది ఉపాధ్యాయుల పదోన్నతి, బదిలీలు జరిగిన వారికి గత రెండు నెలల నుండి జీత భత్యాలు లేక నానా ఇబ్బందులు పడుతున్న నేటికీ జీతాలు చెల్లించలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిటీయఫ్ కారంపూడి శాఖ అధ్యక్షులు వి.వెంకటేశ్వర్లు నాయక్ మరియు ప్రధాన కార్యదర్శి ఆదినారాయణ ,గౌరవ అధ్యక్షులు జి.భాష్కరరావు మరియు ఉపాధ్యక్షులు బి.మాన్ సింగ్ నాయక్ , కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

మెడికల్ మాఫియా ఆగడాలపై చర్యలు తీసుకోండి

విశాలాంధ్ర-గుంటూరు: రోజురోజుకు పేట్రేగిపోతున్న మెడికల్ మాఫియా ఆగడాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ డీఎంహెచ్‌ఓ శ్రావణ్‌బాబుకు ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో శనివారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జంగాల చైతన్య, షేక్ వలిలు మాట్లాడుతూ రాష్ట్రంలో మెడికల్ మాఫియా రోజురోజుకు పెరిగిపోతుందని అన్నారు. ఒకే రకమైన పేర్లతో అక్షరాలు మార్చి నాసిరకం, బోగస్ మందులను విచ్చలవిడిగా విక్రయిస్తున్నారని అన్నారు. కొన్ని ఫార్మా కంపెనీలు, మెడికల్ ఏజెన్సీలు పెద్దఎత్తున కమీషన్లను ఇస్తూ కొన్ని రకాల మందులను మాత్రమే మెడికల్ షాపులలో, హాస్పిటల్స్‌లో అందుబాటులో ఉంచుతున్నారని ఆరోపించారు. అనేక ల్యాబ్‌లు, హాస్పిటల్ టెస్ట్‌లకు సంబంధించిన ధరల పట్టికను ఏర్పాటు చేయకుండా నిబంధనలకు విరుద్ధంగా వేలాది రూపాయాలు వసూలు చేస్తున్నారని అన్నారు. వైద్య ఆరోగ్య శాఖ, డ్రగ్ కంట్రోల్, రెవెన్యూ, పోలీస్, న్యాయశాఖ, మీడియా, స్వచ్ఛంద సంస్థలు, ప్రజా సంఘాలతో ఉమ్మడి సమావేశాలు ఏర్పాటు చేసి జిల్లా స్థాయిలో మెడికల్ మాఫియాను అరికట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి చల్లా మరియదాసు, నాయకులు అరుణ్, జానీ, మొహమ్మద్, మునీర్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన అంతర్జాతీయ గణిత కార్యశాల

విశాలాంధ్ర-తాడేపల్లి: కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీలో ఆధునిక గణిత పద్ధతులు, వాటిని ఉపయోగించే విధానాలపైన నిర్వహించిన అంతర్జాతీయ గణిత సదస్సు శనివారం రెండవ రోజు ముగిసింది. ఒమన్ దేశంకు చెందిన యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ అండ్ అప్లయ్ డ్ సైన్సెస్ నుండి డాక్టర్ సి.శివజ్ఞానం పాల్గొని గ్రాఫ్ థీరి దాని యొక్క అప్లికేషన్లను ఎలా ఉపయోగించి క్లిష్టమైన సమస్యలను పరిష్కరించే విధానాన్ని తన పరిశోధనా పత్రం ద్వారా తెలియపరిచారు. గౌహతికి చెందిన ఐఐటి నుండి ప్రొఫెసర్ నటేషన్ శ్రీనివాసన్ మాట్లాడుతూ న్యూమరకల్ పద్ధతులను ఉపయోగించి పాక్షిక అవకలన సమీకరణాల సాధన గురించి వివరించారు. విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి.పార్థసారధివర్మ, ప్రో వైస్ ఛాన్సలర్లు డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, ఎఫ్ఇడి డైరెక్టర్ డాక్టర్ ఎ.జగదీష్, ఎఫ్ఇడి కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.శివగంగప్రసాద్, డిప్యూటీ కో ఆర్డినేటర్ జె.సోమలాల్, గణిత విభాగాధిపతి డాక్టర్ బివి. అప్పారావు, కార్యశాల కన్వీనర్ డాక్టర్ రేణుక, కో కన్వీనర్ కె.రాజ్యలక్ష్మి, గణిత విభాగ ఆచార్యులు, ఇంజనీరింగ్ విభాగాచార్యులు పాల్గొన్నారు.

ఘనంగా 'మానవత' కార్యవర్గ ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో బాలాజీ కళ్యాణ మండపం నందు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ వార్షిక సర్వసభ్య సమావేశం, నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం శనివారం జరిగింది. మానవత వ్యవస్థాపకులు ఎస్.రామచంద్రా రెడ్డి ఉపనిషత్తుల సారాంశాన్ని, విలువలు, ధర్మం, శాంతి, ఆనందం యొక్క ఔన్నత్యాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ సామాజిక సేవా తత్పరులు చుక్కపల్లి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై మానవత స్వచ్ఛంధ సేవా సంస్థ ఆశయాలను... ఆ సంస్థ అందిస్తున్న సేవలను కొనియాడారు. మానవత సేవా సంస్థ చైర్మన్ పావులూరి రమేష్, కన్వీనర్ నాగిరెడ్డి, గోలి లక్ష్మయ్య, నూతలపాటి తిరుపతయ్య, బొల్లేపల్లి సత్యనారాయణ, వెంకటేశ్వర దేవాలయం చైర్మన్ మస్తానయ్య, మానవత సెంట్రల్ కమిటీ చైర్మన్ రామానుజులు రెడ్డి, డైరెక్టర్లు, గౌరవ సలహాదారులు, సభ్యులు పాల్గొన్నారు.

మహిళలకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం: రుతుస్రావ సమయంలో మహిళల అవసరాలకు వారు పని చేసే ప్రదేశాలలో ప్రత్యేక ఏర్పాట్లు చేసే విధంగా ఆయా సంస్థ యాజమాన్యాలు, పాఠశాలల యాజమాన్యాలు చర్యలు తీసుకునేలా చూడాలని స్త్రీల వైద్య నిపుణురాలు డాక్టర్ శనక్కాయల రాజకుమారి ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు శనివారం స్థానిక పాత గుంటూరు యాదవ హైస్కూల్‌లో 'బహిష్టు పరిశుభ్రతపై అవగాహన సదస్సు' నిర్వహించారు. విద్యార్థినులకు ప్యాడ్స్ పంపిణీ చేశారు. అమ్మాయిలతో పాటు అబ్బాయిలకు కూడా ఈ విషయంపై స్కూలు సమయంలోనే అవగా హన కల్పిస్తే అబ్బాయిలు పెళ్లయిన తర్వాత వారి తల్లికి గానీ...సోదరీ గానీ ఇటువంటి సమస్యలు వచ్చినప్పుడు ఎలా స్పందించాలో తెలుస్తుందన్నారు. డాక్టర్ ఉమా శంకర్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు పీ రామకృష్ణ పాల్గొన్నారు.

గ్రంథాలయం ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-రొంపిచర్ల: మండలంలో సంతగుడిపాడు గ్రామంలో గల శాఖా గ్రంథాలయమును శనివారం ఉమ్మడి గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రంథాలయంలో రికార్డులను, పుస్తకాలను పరిశీలించారు. సిబ్బంది పనితీరును పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు. గ్రంథాలయంలో సిబ్బంది సమయపాలన పాటించి, పాఠకులకు, గ్రామస్తులకు, అందుబాటులో ఉండాలన్నారు. తీరిక సమయాల్లో గ్రామస్తులు గ్రంథాలయాల వద్దకు వచ్చి పుస్తకాలు చదివి విజ్ఞానమును పెంపొందించుకోవాలన్నారు. ఉమ్మడి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కందుల ఝాన్సీ లక్ష్మీ, గ్రంథాలయాధికారి కె.వెంకట్రావు పాల్గొన్నారు.

టీడీపీ ఆధ్వర్యంలో నిరసన

విశాలాంధ్ర-మంగళగిరి: ప్రతిపక్ష పార్టీలను భయపెట్టేందుకు వైసీపీ గుండాలు దాడులు, ఆరాచకాలకు పాల్పపడుతున్నారని టీడీపీ నాయకులు మండిపడ్డారు. పుంగనూరులో టీడీపీ నాయకులపై దాడిని ఖండిస్తూ మంగళగిరి రూరల్, పట్టణ టీడీపీ ఆధ్వర్యంలో శనివారం పెద్దఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. మంగళగిరి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బైఠాయించి టీడీపీ శ్రేణులతో కలిసి నిరసన తెలిపారు. మంత్రి పెద్దిరెడ్డిని వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. అంతకు ముందు టీడీపీ కార్యాలయం నుంచి అంబేద్కర్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తమ్మిశెట్టి జానకీదేవి, పోతినేని శ్రీనివాసరావు, దామర్ల రాజు, తోట పార్ధసారథి, గోవాడ దుర్గారావు, షేక్ రియాజ్, మల్లవరపు వెంకట్, ఆకుల జయసత్య, కాంద్రు శ్రీనివాసరావు, గుత్తికొండ ధనుంజయరావు, జవ్వాది కిరణ్ చంద్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య విద్యకు దూరంచేసే జీఓ రద్దు చేయాలి

విశాలాంధ్ర-తెనాలి: మెరిట్ విద్యార్థులకు ఎంబీబీఎస్ విద్యను దూరం చేసే జీఓ 107, 108లను రద్దు చేయాలని, లేకుంటే వైఎస్సార్ హెల్త్ యూనివర్సిటీని ముట్టడిస్తామని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పాశం వెంకటేష్, బందెల నాసర్ జీ హెచ్చరించారు. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో తెనాలి పట్టణంలో విద్యార్థులతో కలిసి శనివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాశం వెంకటేష్, బందెల నాసర్ జీలు మాట్లాడుతూ దళిత, గిరిజన, మైనారిటీ విద్యార్థుల నోట్‌లో మట్టి కొట్టి రాజ్యాంగానికి విరుద్ధంగా సంపన్న వర్గాలకు వైద్య విద్యను అందించేందుకు దోహదం చేసే జీఓ నెంబర్ 107, 108లను ప్రభుత్వం తీసుకువచ్చిందని మండిపడ్డారు. ఏఐఎస్ఎఫ్ తెనాలి నియోజకవర్గ కన్వీనర్ మద్దనేని కిరణ్ బాబు, పట్టణ కార్యదర్శి చెన్నూరి సాయి, సహాయ కార్యదర్శి శివ, నాయకులు సాయి, కోలా శేఖర్, రవి తేజ, వివేక్, బాషా, విద్యార్థులు పాల్గొన్నారు.

సీపీఐ నియోజకవర్గ సమావేశం

విశాలాంధ్ర-తెనాలి: భారత కమ్యూనిస్టు పార్టీ తెనాలి నియోజకవర్గ సమితి సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశానికి తెనాలి పట్టణ కార్యదర్శి మద్దినేని కిరణ్‌బాబు అధ్యత వహించారు. ముఖ్యఅతిథి సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలోకి రాగానే రాష్ట్రంలో ప్రతి పేదవాడు విద్యా, వైద్యం సక్రమంగా అందట్లేదని, నిత్యవసర సరుకులు ధరలు కొనాలంటే ప్రతి పేదవాడికి గుదిబండగా మారిందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో కార్పొరేట్ వ్యక్తులు పాలన నడుపుతున్నాయని బిజెపి అంటే బి ఫర్ బాబు, జె ఫర్ జగన్, పి ఫర్ పవన్ ఈ ముగ్గురు రాజకీయ నాయకులు రాష్ట్ర ప్రజలను మోసం చేస్తూ మన రాష్ట్రానికి రావాల్సిన ప్రత్యేక ప్యాకేజీలు గాని రాకుండా చేస్తున్నారన్నారు. ఆగస్టు 17న రాష్ట్రాన్ని రక్షించండి-దేశాన్ని కాపాడండి అనే నినాదంతో బస్సు యాత్ర వైజాగ్ స్టీల్‌ప్లాంట్ దగ్గర నుండి ప్రారంభమై రాష్ట్ర నలుమూలలకు వెళుతుందన్నారు. ఎడిసి తెనాలి కార్యదర్శి గురుబ్రహ్మం, బీ కృష్ణ, చెరుకుమల్లి సింగారావు, టీ బాలస్వామి, ఏఐవైఎఫ్ తెనాలి నియోజకవర్గ కార్యదర్శి పల్నాటి నాగరాజు, బీ రాజేష్, చెన్నూరి రవితేజ, కోలా శేఖర్ పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-పర్చూరు: ఏపీ ఎన్‌జీఓ రాష్ట్ర మహాసభలు 21,22 తేదీల్లో విజయవాడలో జరుగుతున్నాయని, వాటిని విజయవంతం చేయాలని పర్చూరు తాలుకా ఎన్‌జీఓ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎం సత్యనారాయణ, తాళ్ళూరి సుధాకర్ తెలిపారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద శనివారం ఎన్‌జీఓ అసోసియేషన్ తాలుకా యూనిట్ కార్యవర్గ సభ్యుల సమావేశం జరిగింది. అసోసియేట్ అధ్యక్షులు కె.కుమారి, కోశాధికారి సిహెచ్ ప్రేమ్‌చంద్, ఉపాధ్యక్షులు కె.సత్యనారాయణ, పద్మావతి, సుబ్బారావు, సంయుక్త కార్యదర్శులు రఫీ, వసంతవల్లి, ప్రేమ్‌కుమార్, జిల్లా కమిటీ సభ్యులు నారాయణరావు, ప్రకాశం, సాయికుమార్ ఉన్నారు.

పల్నాడు సమస్యలు లోకేష్‌కు వివరిస్తాం



విశాలాంధ్ర-కారంపూడి: టిడిపి పార్టి యువ నాయకుడు నారా లోకేష్‌కు పల్నాడు ప్రాంత సమస్యలను వివరించి స్పష్టమైన హామిని తీసుకుంటామని మాచర్ల నియోజకవర్గ టిడిపి పార్టి ఇన్‌చార్జ్ జూలకంటి బ్రహ్మానందరెడ్డి తెలిపారు. నారా లోకేష్ బస ఏర్పాట్లను శనివారం గురజాల మాజీ శాసన సభ్యులు యరపతినేని శ్రీనివాసరావు, చిలకలూరిపేట మాజీ శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు, పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి చిరుమామిళ్ల మధుబాబులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతు కుప్పం నుండి ఒక్కరితో ప్రారంభమయిన యువగళం పాదయాత్ర సునామిల సాగుతుందన్నారు. యువగళంలో పాల్గొంటున్న జన ప్రవాహాన్ని చూసి తట్టుకోలేక సభను అడ్డుకునేందుకు రౌడీమూకలు అలజడి చేయాలని చూస్తున్నారన్నారు. ప్రాణాలొడ్డి పోరాటం చేసైనా రౌడీ మూకలను తరిమికట్టేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. పోలీసులు పద్ధతి మార్చుకోవాలని, ఇప్పటికైనా రాజ్యాంగబద్ధంగా విధులు నిర్వర్తించాలన్నారు. ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతు టిడిపి కార్యకర్తలపై దాడులు చేస్తు తిరిగి వారిపై అక్రమంగా హత్యాయత్నం కేసులను పోలీసులు బనాయిస్తున్నారన్నారు. వెల్దుర్తి మండలంలో నాలుగు రోజుల క్రిందట 18 సంవత్సరాల బాలికపై దాడి చేస్తే పోలీసులు కేసు నమోదు చేయలేదని, తిరిగి రెండో సారి ఆ అమ్మాయి కుటుంబంపై దాడులకు తెగబడ్డారన్నారు. న్యాయం కోసం స్టేషన్‌కు వెళ్తే బాధితులపై అక్రమంగా కేసులు బనాయించారన్నారు. కేసులు నమోదు చేసేందుకు పిన్నెల్లి బ్రదర్స్ అనుమతి పోలీసులు తీసుకోవడం సిగ్గు చేటన్నారు.

ఉచిత కంటి పరీక్షలు

విశాలాంధ్ర-రొంపిచర్ల: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో శనివారం పెదకాకాని శంకర కంటి ఆస్పత్రి, రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు వికాస్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించటం జరిగింది. గత నెలలో జరిగిన ఉచిత కంటి మెగా వైద్యశిబిరములో కంటి ఆపరేషన్లు చేయించుకున్న 400 మందికి శంకర కంటి ఆస్పత్రి వైద్యులు కంటిపరీక్షలు నిర్వహించి ఉచితముగా కళ్ళజోళ్ళు, కంటి డ్రాప్స్ పంపిణీ చేశారు. కంటి పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ పడాల చక్రారెడ్డి, రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు వికాస్ సభ్యులు పడాల జగన్మోహన్ రెడ్డి, వైద్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

లోక్‌అదాలత్‌పై సమీక్షా సమావేశం

విశాలాంధ్ర-గురజాల: గురజాల మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ 10వ అదనపు జిల్లా కోర్ట్ న్యాయమూర్తి వెంకటేశ్వర్లు అధ్యక్షతన వచ్చే నెల 9వ తేదీన జరగబోయే జాతీయ లోక్ ఆదాలపై శనివారం జిల్లా కోర్టు హాల్ నందు సమీక్ష సమావేశం నిర్వహించారు. పలు కోర్టులలో పెండింగ్లో ఉన్న కేసులలో రాజీ పడదగిన కేసుల గురించి చర్చించారు. అధిక సంఖ్యలో కేసులను పరిష్కరించే విధంగా చూడాలని న్యాయమూర్తి కోరారు. ఈ సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి వెంకట శేషాద్రి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ షర్మిల, ఏపీపి బండి వీరభద్రుడు, బార్ అధ్యక్షులు జానీ బాషా, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

పశువుల పాక వద్ద వివాదం... ఇద్దరికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-వెల్దుర్తి: మండల పరిధిలోని బోదల వీడు గ్రామంలో ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షణలో పలువురుకి గాయాలయ్యాయి. పశువుల పాక వద్ద వచ్చిన వివాదం చిలికి చిలికి గాలివానై ఇరువార్గాల మధ్య ఘర్షణకు దారి తీసింది. ఈ వివాదంలో మామిళ్ళపల్లి కోటయ్య తలకు తీవ్ర గాయమైంది. అలాగే నంబూరు లక్ష్మమ్మకు కూడా తీవ్రగాయమైంది. వీరిని మాచర్ల ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స అందించారు. ఈ వివాదం ముదిరి రాజకీయ రంగు పులుముకుంది. దీనిపై తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ జూలకంటి బ్రహ్మానంద రెడ్డి పోలీసులపై, వైఎస్సార్సీపీపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ వివాదంలో ఇరు వర్గాలకు చెందిన నంబూరి కృష్ణమూర్తితో పాటు మరో ఐదుగురుపై, మామిళ్ళపల్లి కోటయ్యతో సహా ఆరుగురుపై ఎస్సై శ్రీహరి కేసు నమోదు చేశారు.

ప్రజా సైన్స్ ఉద్యమ నేత జంపా

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం: మూడు దశాబ్దాలకు పైగా సమాజ సేవలో నిమగ్నమై అంకితభావంతో చివరి వరకూ కొనసాగిన జంపా కృష్ణ కిషోర్ నిత్య, చైతన్య శీలి, ప్రజా సైన్స్ ప్రచారోద్యమ సైనికుడని జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అన్నారు. ఈ మేరకు స్థానిక అవగాహన సంస్థ కార్యాల యంలో ఆ సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి అధ్యక్షతన జంపా సంస్మరణ సభ జరిగింది. ఈ సందర్భంగా జంపా కృష్ణ కిషోర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ 20 సంవత్సరాలు పాటు ప్రజా సైన్స్ ఉద్యమంలో పూర్తి కాలపు కార్యకర్తగా కృషి చేస్తూ శాస్త్రీయ భావజాలాన్ని అందించారని కొనియాడారు. జన విజ్ఞాన వేదిక వ్యవస్థాపక సభ్యునిగా, విజయవాడ ఫిల్మ్ సొసైటీ కార్యదర్శిగా, ఎన్నికల నిఘా వేదిక కన్వీనర్‌గా, ప్రజాస్వామ్య పరిరక్షణ వేదిక నిర్మాతగా పలు సామాజిక, సాంస్కృతిక రంగాలలో అవిరళ కృషి జరిపిన ధన్య జీవి జంపా అని ప్రశంసించారు. ఆలిండియా ప్రోగ్రెసివ్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఎస్.హనుమంతరెడ్డి మాట్లాడుతూ అన్ని భావోద్యమ సంఘాలు ఒక్కతాటిపైకి రావాలని ఆశించిన జంపా మరణం సైన్స్ ఉద్యమాలకు తీరని లోటు అని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో ఎన్.అరవింద, ఎస్ఎస్ శంకర్‌రెడ్డి, అవధానుల హరి తదితరులు పాల్గొన్నారు.

కార్మిక హక్కుల రక్షణకు ఉద్యమిద్దాం: ఏఐటీయూసీ

విశాలాంధ్ర-గుంటూరు: దేశవ్యాప్తంగా జరగబోతున్న కార్మిక మహా గర్జనను విజయవంతం చేయాలని, అందులో భాగంగా విజయవాడలో జరుగుతున్న కార్మిక మహా ధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున శనివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గుంటూరు ప్రభుత్వ వైద్యశాల(జీజీహెచ్), ఆర్టీసీ బస్టాండ్‌లో సమావేశాలు నిర్వహించడం జరిగింది. ఏఐటీయూసీ గుంటూరు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకిటి అరుణ్ కుమార్, మేడా హనుమంతరావులు మాట్లాడుతూ ప్రజల సంపద మొత్తం కూడగట్టి ఏర్పాటుచేసిన ప్రభుత్వ రంగ సంస్థలను అంబానీ, ఆదాని లాంటి కార్పొరేట్ వ్యక్తులకు ధారాదత్తం చేస్తున్న నరేంద్ర మోదీ ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా కార్మిక వర్గం పెద్దఎత్తున పోరాటాలకు సిద్ధమవుతుందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ ధ్యేయంగా ఈ నెల 9న విజయవాడలో తలపెట్టిన కార్మిక మహాగర్జన ధర్నా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గుంటూరు ప్రభుత్వ వైద్యశాలలో(జీజీహెచ్) ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ సమావేశం నిర్వహించి, మహా ధర్నాకు సంబంధించి గోడపత్రికను ఆవిష్కరించారు. ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వద్దే బాలయ్య మాట్లాడుతూ కార్మికులు ఐక్యంగా ఉద్యమాలు నిర్వహించాలని, అప్పుడే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. జీజీహెచ్ బ్రాంచ్ అధ్యక్షుడు కె.వెంకటేశ్వరరావు, ఆర్టీసీ పోర్టల్ హమాలి నాయకులు లక్ష్మారెడ్డి, వెంకటరెడ్డి, మోహన్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

9న విజయవాడలో శ్రామిక జనగర్జన

విశాలాంధ్ర-తెనాలి: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను, ఎండగట్టేందుకు ఈ నెల 9వ తేదీ విజయవాడలో జరగనున్న క్విట్ మోడి - సేవ్ ఇండియా నినాదంతో నిర్వహించే మహాధర్నాను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మేడా హనుమంతరావు ఉపాధ్యక్షులు గురుబ్రహ్మం పిలుపునిచ్చారు. తెనాలిలో శనివారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వివిధ ప్రజా సంఘాల సమావేశాల్లో హనుమంతరావు మాట్లాడుతూ ఒక్క ప్రభుత్వరంగ సంస్థను ఏర్పాటు చేయలేని హీన చరిత్ర కలిగిన ఒకేఒక్క దేశప్రధాని నరేంద్రమోదీ అన్నారు. అంబానీ, ఆధాని లాంటి కార్పొరేట్ వ్యక్తులకు యావత్ భారతదేశ సంపదను దోచిపెడుతున్న కార్పొరేట్ బంట్రోతు ప్రధానిగా వుండటం దేశ ప్రజల దౌర్భాగ్యమని వారన్నారు. కుల, మతాల మధ్య చిచ్చు పెట్టి దేశప్రజల ఐక్యతను విచ్ఛిన్నం చేస్తున్నది మోడీ అన్నారు. బొల్లిముంత కృష్ణ, తుంగ బాలస్వామి, మాచర్ల శివయ్య, వెంకటసుబ్బయ్య తదితర కార్మికులు పాల్గొన్నారు.

మహాగర్జన సభ జయప్రదం చేయండి

విశాలాంధ్ర-గురజాల: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 9వ తేదీన కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రామిక మహా గర్జన సభను జయప్రదం చేయాలని పల్నాడు జిల్లా ఏఐటీ యూసీ కన్వీనర్ కాసా రాంబాబు కోరారు. 9వ తేదీన జరిగే మహా ధర్నాకు కార్మికులు, అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి చలో విజయవాడ, శ్రామిక మహా గర్జన సభను జయప్రదం చేయాలని కోరుతూ ఏఐటీయూసీ, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పల్నాడు జిల్లాలో పర్యటిస్తున్న జీపు ప్రచార జాత శనివారం గురజాల చేరుకుంది. సీఐటీయూ అధ్యక్షులు హనుమంత రెడ్డి, సీపీఐ పట్టణ అధ్యక్షుడు ఏ పిచ్చయ్య, నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహారాజశ్రీ మాచర్ల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S NO : 258/2020

బిట్వీన్,
ముత్యాల అమృతమ్మ - వాది.
వర్సెస్
మండలపు సత్యనారాయణ - ప్రతివాది.
To,
మండలపు సత్యనారాయణ తండ్రి రామయ్య, 69 సంవత్సరములు, రిటైర్డ్ ఉద్యోగి, లింగంగుంట గ్రామము, సాయిబాబా గుడి వద్ద, రైల్వే ట్రాక్స్ పక్కన, నరసరావుపేట పోస్ట్ మరియు మండలం, పల్నాడు జిల్లా.

పైన తెలిపిన దావాను ప్రామిసరీ నోటు ఆధారం చేసుకుని దావా దాఖలు చేయగా ఐ.ఎ నెం : 367/2020 నోటీసులు మరియూ దావా సమన్లు ఎన్ని పర్యాయములు పంపినా తీసుకొని యుండలేదు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తము ది.16-08-2023 కు వాయిదా వేసి యున్నారు. ఆ దినమున పైకోర్టు వారి ఎదుట ఉదయం 10:30 గంటలకు మీరు స్వయంగా కానీ, వకీలు ద్వారా కానీ హాజరై మీకు ఏమైనా అక్షేపణలు యున్న యెడల తెలుపుకొనగలరు. లేనియెడల మీ పరోక్షమందు దావా తీర్మానము జరుగును.
వాయిదా : 16-08-2023.
(కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

చిలమకూరి నాగిరెడ్డి, అందుగుల బాలజోజి
వాది తరపు న్యాయవాదులు
సెల్ : 9441129568, 9866499823.

బలహీన వర్గాలు రాజకీయంగా ఎదగాలి

విశాలాంధ్ర-రేపల్లె: బడుగు బలహీన వర్గాలకు చెందిన వారు రాజకీయంగా ఎదిగేందుకు జనసేన పార్టీ ఒక చక్కని వేదిక అని జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బలహీన వర్గాలు ఓటరులుగా కాకుండా నాయకులుగా ఎదగాలని పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఇచ్చిన పిలుపు మేరకు పలువురు పార్టీలో చేరుతున్నారని తెలిపారు. పట్టణంలోని 13 వ వార్డుకు చెందిన వడ్డెర కుల సంఘం అధ్యక్షులు తిరుపతి నాగరాజు పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై పీఏసీ చైర్మన్, జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరినట్లు చెప్పారు. రాజకీయంగా అణగదొక్కబడిన కులాల వారిని ఓటర్లు గా కాకుండా బలమైన నాయకులుగా తీర్చిదిద్దడమే జనసేన పార్టీ లక్ష్యంగా పెట్టుకుందని, నాగరాజు లాంటి కుల సంఘ నాయకులు ముమ్ముందు భారీగా జనసేన పార్టీ లో చేరుతారని తెలిపారు. జనసేన పార్టీ ధన రాజకీయాలకంటే, బలహీన వర్గాల వారిని సామాజికంగా, ఆర్థికంగా ముందుకు నడిపించే బాధ్యతాయుతమైన రాజకీయాలు చేస్తుందని అన్నారు. ఈ మేరకు తిరుపతి నాగరాజుకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు బత్తుల మల్లి, రాజశేఖర్, దేవగిరి శంకర్,పరిశా పవన్ కళ్యాణ్, పల్లపు బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

నా మట్టి నాదేశం జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-బాపట్ల: నా మట్టి నా దేశం కార్యక్రమాన్ని జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో జయప్రదంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా తెలిపారు. నా మట్టి నా దేశం ,ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాల నిర్వహణపై జిల్లా స్థాయి అధికారులతో శనివారం స్థానిక కలెక్టరేట్‌లోని స్పందన సమావేశ మందిరంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మట్టి యాత్ర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని చెప్పారు. ప్రతి అసెంబ్లీ నియోజక వర్గ స్థాయిలో సేకరించిన మట్టిని ఢిల్లీకి తీసుకువెళ్లాలన్నారు. ఈనెల 9వ తేదీ నుంచి 28వ తేదీ వరకు అన్ని పంచాయితీలలో వేడుకలు జరపాలన్నారు. ముఖ్యంగా వాలంటీర్లు, గ్రామ సచివాలయాల సిబ్బంది ఈ కార్యక్రమాలు చేపట్టాలని, యువత, విద్యార్థులను భాగస్వాములను చేయాలన్నారు. విధి నిర్వహణలో మృతి చెందిన అమరవీరులైన జవాన్లు, పోలీసుల పేర్లను శిలాఫలకంపై ముద్రించి, గౌరవప్రదంగా పంచాయతీలో ఈనెల తొమ్మిదో తేదీన శిలాఫలకాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలతో పంచ్ ప్రాన్ ప్రతిజ్ఞ చేయించి సెల్ ఫోన్‌లో సెల్ఫీ ఫోటోలు పంపాలన్నారు. వసుదా వందన్ కింద ప్రతి పంచాయతీలో 75 మొక్కలు నాటాలన్నారు. వీరులకు వందనం కార్యక్రమం కింద మృతులైన త్రివిధ దళాల కుటుంబీకులు, విధి నిర్వహణలో మృతి చెందిన పోలీసుల కుటుంబీకులను సన్మానించాలన్నారు. ఈనెల 15వ తేదీన ప్రతి పంచాయతీలో జాతీయ జెండాల ఆవిష్కరణ కార్యక్రమాలు జరపాలన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, వాలంటీర్లు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొనేలా చూడాలన్నారు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని అక్టోబర్ రెండో తేదీ నుంచి అన్ని గ్రామాలలో ప్రారంభించాలని తెలిపారు. ప్రతి గ్రామంలో కబడ్డీ, వాలీబాల్, షటిల్ బ్యాట్మెంటన్, ఖోఖో, క్రికెట్ పోటీలు నిర్వహించాలన్నారు. గ్రామస్థాయిలో విజేతలైన ఆటగాళ్లను మండల జట్టుకు, మండల స్థాయి నుంచి నియోజకవర్గానికి, తదుపరి జిల్లా స్థాయికి, రాష్ట్రస్థాయికి విజేతలను పంపుతామన్నారు. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి యువతను చైతన్య ప్రచారచాలన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలననుసరించి క్రీడా పోటీలు నిర్వహించాలన్నారు. గ్రామస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన పలు సూచనలు చేశారు. కార్యక్రమాలకు జిల్లాస్థాయి నోడల్ అధికారిగా జిల్లా సంయుక్త కలెక్టర్ వ్యవహరిస్తారని తెలిపారు. ప్రజలలో దేశభక్తిని నింపడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా 'నా మట్టి నా దేశం' కార్యక్రమాలను నిర్వహిస్తోందని బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి చెప్పారు. కుల, మతాలు, రాజకీయ పార్టీలకు అతీతంగా స్వాతంత్ర దినోత్సవాన్ని పండుగగా జరుపుకుంటారని వివరించారు. జాతి ఉన్నతి, ఔన్నత్యాన్ని చాటి చెప్పుకునే గొప్ప అవకాశం లభించిందన్నారు. ప్రజలంతా సహకరించి కార్యక్రమాలలో భాగస్వాములు కావాలన్నారు. అధికారులు సమన్వయంతో పని చేసి కార్యక్రమాలను జయప్రదం చేయాలన్నారు. ప్రజలలో స్ఫూర్తి నింపడం, పోటీ తత్వాన్ని మెరుగుపరచడానికి ఆడుదాం ఆంధ్ర క్రీడ పోటీలను ప్రభుత్వం నిర్వహించడం అభినందనీయమన్నారు. జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్ మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాలలో పాల్గొనే క్రీడాకారులు ఈనెల 14వ తేదీ నుంచి తమ పేర్లను ఆన్లైన్ లో నమోదు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. మండల స్థాయిలో తహసిల్దార్లు, ఎంపీడీవోలు, ఎంఈవోలు సంయుక్తంగా క్రీడా సామాగ్రి కొనుగోలులు, నాణ్యత పరిశీలనను పరిశీలించాలన్నారు. ముందస్తుగా గ్రామస్థాయిలో సచివాలయాల పరిధిలో క్రీడా ప్రాంగణాలను గుర్తించాలని సూచించారు. ప్రజలు విరివిగా పాల్గొనేలా అధికారులు చైతన్య పరచాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిని కె. లక్ష్మీశివజ్యోతి, అనుబంధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
బాపట్ల జిల్లా

మహిళ అనుమానాస్పద మృతి

విశాలాంధ్ర-కొల్లూరు: హెూటల్‌లో పని చేస్తూ అద్దెఇంటిలో ఒంటరిగా ఉంటున్న కొండా చిన్ని (50) మృతి చెందింది. తన ఇంటిలో నుంచి దుర్వాసన వస్తుండడంతో అనుమానంతో ఈ విషయాన్ని ఇంటి యజమాని పోలీసులకు తెలపడంతో వారు సంఘటనా స్థలానికి చేరకుని చూడగా అమె మృతి చెంది ఉండడాన్ని శుక్రవారం గుర్తించారు. అప్పటికే ఆమె మృతదేహం పాడై పోయి ఉండడంతో తెనాలి నుంచి ప్రభుత్వ వైద్యులను పిలిపించి శవపరీక్ష నిర్వహించి బంధువులకు అప్పగించినట్లు సీఐ వెంకటేశ్వరరావు తెలిపారు. వీఆర్ఓ రవికుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ రాజ్యలక్ష్మి శనివారం తెలిపారు.

జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్‌గా అరుణకుమారి

విశాలాంధ్ర-బాపట్ల: జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్‌గా వి.అరుణకుమారి ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఈమె ఏలూరు జిల్లా ఎన్ఫోర్స్మెంట్ సూపరిండెంట్‌గా విధులు నిర్వహిస్తు ఇటీవల జరిగిన బదిలీలలో భాగంగా బాపట్లకు వచ్చారు. ఈ నేపధ్యంలో శనివారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

శభాష్ వలంటీర్ కాగిత జీవన్

విశాలాంధ్ర-బాపట్ల: పట్టణంలోని 22వ వార్డు 14వ సచివాలయ పరిధిలో నివాసం ఉండే మహిళా ఆనారోగ్యంతో గుంటూరులోని లలితా ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటుంది. ఈ నేపథ్యంలో వాలంటీర్ కాగిత జీవన్ బాబు శనివారం ఆసుపత్రిలో ఉన్న మహిళ వద్దకు వెళ్లి ఫించన్‌ను అందజేశారు. ఆసుపత్రిలో ఉండే వారికి నగదు అవసరం ఉంటుందని తమ కర్తవ్యంగా జగనన్న ఆశయంగా ఆపదలో ఉండేవారికి సాయంచేయటమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. పట్టణంలోని పలువురు జీవన్‌ను శభాష్ అంటూ అభినందించారు.

యువగళం పాదయాత్రలో లోకేష్‌తో వేగేశన

విశాలాంధ్ర-బాపట్ల: పల్నాడు జిల్లా వినుకొండలో జరుగుతన్న యువగళం పాదయాత్రలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌తో టీడీపీ ఇంచార్జీ వేగేశన నరేంద్రవర్మ పాల్గొన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకొంటూ వారికి భరోసానిస్తూ చేపట్టిన యువగళం పాదయాత్ర పార్టీ కేడర్‌లో మరింత ఉత్సాహనిస్తుందని వేగేశ తెలిపారు. భోజన విరామ సమయంలో క్యాంప్ సైట్ వద్ద లోకేష్ కలిసి ఆయనతో పాటు అక్కడ నుండి పాదయాత్రలో వేగేశన పాల్గొన్నారు.

వేగేశన పరామర్శ

విశాలాంధ్ర-బాపట్ల: బాపట్ల మండలం మద్దిబోయినవారిపాలెంకు చెందిన మద్దిబోయిన రాంబాబు, కర్లపాలెం మండలం పేరలి గ్రామానికి చెందిన జోగి వీరయ్య శనివారం మృతిచెందారు. ఈ నేపథ్యంలో ఇరువురి మృతదేహాలను టీడీపీ నియోజకవర్గ ఇంచార్జీ వేగేశన నరేంద్రవర్మ వారి భౌతికకాయలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయనతో పాటు పార్టీ నాయకులు నివాళురల్పించారు.

విక్టర్ ప్రసాద్‌కు బాపట్ల ఎంపీ టికెట్ ఇవ్వాలి

విశాలాంధ్ర-బాపట్ల: రాష్ట్ర ఎస్సీ కమీషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్‌కు వైసీపీ తరపున బాపట్ల ఎంపీ టికెట్ ఇవ్వాలని దళిత నాయకులు డిమాండ్ చేశారు. పట్టణంలోని అంబేద్కర్ భవన్‌లో శనివారం పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల దళిత నాయకుడు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు జ్యోతి రమేష్‌బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో నిస్వార్ధంగా సమస్యలపై పదవి చేపట్టిన నాటి నుంచి అలుపెరగక క్షేత్రస్థాయిలో పర్యటించి పరిష్కారం చేస్తున్న ఎస్సీ కమీషన్ చైర్మన్ మారుమూడి విక్టర్‌ప్రసాద్‌కు బాపట్ల పార్లమెంట్ స్థానం ఇవ్వాలని ముక్త కంఠంతో కోరుతున్నామన్నారు. బాపట్ల పార్లమెంట్‌తో విక్టర్ ప్రసాద్‌కు ఎంతో కాలంగా పరిచయాలు ఉన్నాయని ఆయన అభ్యర్థిత్వాన్ని అందరూ స్వాగతిస్తారని తెలిపారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి విక్టర్ ప్రసాద్‌కు కేటాయించాలన్నారు. నాయకులు జూపూడి ఆశీర్వాదం, దాసరి బాలకృష్ణ, కొమ్మలపాటి బుజ్జిబాబు, బత్తుల చందు, మేడికొండ రామారావు, హరిబాబు, చంటిబాబు, మార్పు దీనరాజు, రమణయ్య, జోగి వేణు, దాసరి లృక్ష్మి యోహోను తదితరులున్నారు.

చేనేతకు జీరో జీఎస్టీ అమలు చేయాలి



విశాలాంధ్ర-చెరుకుపల్లి: ఎందరో కార్మికుల జీవనాధారమైన చేనేత రంగానికి జీఎస్టీ ని రద్దు చేయాలని అఖిలభారత పద్మశాలి చేనేత విభాగం జాతీయ కార్యదర్శి, ఆరుంబాక చేనేత సహకార సంఘం అధ్యక్షులు దివి రాం బాబు అన్నారు. శనివారం ఆయన కోస్తా ఆంధ్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు జీవీ నాగేశ్వరరావు కోస్తా ఆంధ్ర పద్మశాలి యువజన విభాగం అధ్యక్షులు బళ్లా పరమేశ్వరరావు యువజన విభాగం ప్రధాన కార్యదర్శి పోలిశెట్టి సురేంద్ర బాబులతో కలిసి ఈనెల 7వ తేదీన న్యూఢిల్లీలో జరుగు చేనేత మార్చిలో పాల్గొనేందుకు ప్రయాణమయ్యారు. వారు మాట్లాడుతూ ఎంతో కాలంగా చేనేత కార్మికులు తాము నమ్ముకున్న రంగంలో జీవనోపాధి సరిపోక వేరు వేరు వృత్తులకు వెళ్ళిపోతున్న తరుణంలో చేనేత రంగాన్ని ఆదుకోవలసిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు అది పురాతనమైన చేనేత రంగం తన కళను మెరుగు పరుచుకునేందుకు అవసరమయ్యే వసతులు కల్పించాల్సిన ప్రభుత్వాలు ఈ రంగాన్ని పట్టించుకోక పోవడం విచారకరమన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న చేనేత రంగానికి సంబంధించిన వ్యక్తులు సోమవారం న్యూఢిల్లీలో ఎర్రకోట నుండి రాజ్ఘాట్ వరకు చేనేత మార్చి నిర్వహించి ప్రభుత్వానికి తమ నిరసన తెలియ జేయునన్నారు. ఈ కార్యక్రమంలో కోస్తా ఆంధ్ర పద్మ శాలి సంఘం అధ్యక్షుడు జి.వి.నాగేశ్వరరావు, అఖిలభారత పద్మశాలి చేనేత విభాగం జాతీయ కార్యదర్శి దివి రాంబాబు, కోస్తాఆంధ్ర పద్మశాలి యువజన విభాగం అధ్య క్షుడు బళ్ళా పరమేశ్వరరావు, యువజన ప్రధాన కార్యదర్శి వీ డోలా రమేష్, గుంటూరు జిల్లా పద్మశాలి యువజన విభాగం ఉపాధ్యక్షుడు పీ సురేంద్రబాబు ఉన్నారు.

మల్టీ స్పెషాలిటీ వైద్య శిబిరం వినియోగించుకోండి

విశాలాంధ్ర-యద్దనపూడి: బాపట్ల పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆధ్వర్యంలో రమేష్ హాస్పటల్, గుంటూరు వారి సౌజన్యంతో ఏలూరి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉచిత మల్టీ స్పెషాలిటీ వైద్య శిబిరాన్ని నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల టిడిపి అధ్యక్షులు రంగయ్య చౌదరి అన్నారు. మెగా వైద్య శిబిరం అవశ్యకతను గురించి డాక్టర్ భరత్ యద్దనపూడి మండల టిడిపి నాయకులకు వివరించారు. ఇంకొల్లు ఉన్నత పాఠశాలలో ఉదయం 10 గంటలనుండి సాయంత్రం 4 గంటల వరకు జరుగుతుందని అన్నారు. వైద్య శిబిరం నందు ఎముకలు, కీళ్ల వైద్య నిపుణులు, గుండె వైద్య నిపుణులు, ఊపిరితిత్తుల వైద్య నిపుణులు, అంటువ్యాధులకు వైద్య నిపుణులు, చిన్నపిల్లల వైద్యనిపుణులు, ప్రసూతి వైద్య నిపుణులు, జీర్ణకోశ, మూత్ర సంబంధ వైద్య నిపుణులు, అందుబాటులో ఉంటారని, ప్రజలందరూ అవకాశం వినియోగించుకోవాలని తెలిపారు. టీడీపీ నాయకులు కనపర్తి నాగేశ్వరరావు గుదే తారక రామారావు, కొరటాల వంశీకృష్ణ కోయ సతీష్, ఈరపనేని వాసు, సూరిశెట్టి శ్రీనివాసరావు, వజ్జ సుబ్బరామయ్య, షేక్ బాజీ, రాయుడు పాల్గొన్నారు.

జగనన్నా... మా కుటుంబాన్ని ఆదుకోండి

విశాలాంధ్ర-చీరాల : జగనన్న మా కుటుంబాన్ని ఆదుకోవాలంటూ చీరాల నగర్‌కు చెందిన నంగు శ్రీనివాసరెడ్డి భార్య నంగు అన్నపూర్ణ సీఎం జగన్‌ను వేడుకొంది. వారికి ఇద్దరు పిల్లలు నంగు ఉమామహేశ్వర్,నంగు రత్నకుమారి అనే ఇద్దరు పిల్లలు ఉన్నారని,అయితే 20 సంవత్సరాల క్రితం గ్రామంలో జరిగిన ఘర్షణలో నా భర్త శ్రీనివాసరెడ్డి తలకు బలమైన దెబ్బ తగలడంతో మూడు నెలలు కోమాలో ఉన్నాడని,గుంటూరు బెంగళూరు హైదరాబాదు పలు హాస్పిటల్స్‌కు తిరిగి హైదరాబాదులోని యశోద హాస్పిటల్ లో మూడుసార్లు సర్జరీ చేయించినామని అన్నపూర్ణ ఆవేదన వ్యక్తం చేసింది.సర్జరీలు చేశాక శ్రీనివాసరెడ్డికి ప్రాణాపాయ స్థితి తప్పి బయట పడినాడు కానీ మాట్లాడలేని పరిస్థితిలో ఉన్నాడని,ప్రస్తుతం యశోద ఆసుపత్రిలో వైద్యం చేయిస్తున్నామని,ఇప్పటి వరకు రూ. 7 లక్షలు పైగా ఖర్చు చేయడం జరిగిందని ఆయన బ్రతకాలంటే ఇంకా రెండు సర్జరీలు చేయాలని డాక్టర్లు చెబుతున్నారని నంగు అన్నపూర్ణ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వారం రోజుల్లో సర్జరీ చేయడం కొరకు హాస్పిటల్లో అడ్మిట్ చేయమని డాక్టర్‌లు చెప్పారని,ఇప్పుడు చేయబోతున్న సర్జరీకి సుమారు రూ.2 లక్షలు అవసరం ఉందని,వ్యవసాయ కూలీగా పని చేసుకుని నాకుటుంబాన్ని పోషించుకుంటున్న నేను ఇద్దరు పిల్లల చదువులు భర్త ఆరోగ్యం కొరకు అవుతున్న ఖర్చులు భరించే స్తోమత లేని పరిస్థితిలో ఉన్నామని అన్నారు. అందరికి అడగకుండానే సహాయం చేస్తున్న జగనన్న మా యందు దయవుంచి నా భర్త వైద్యం ఖర్చుల విషయంలో సహాయం చేసి మమ్మల్ని ఆదుకోవాలని కోరుతున్నామన్నారు.

సమన్వయంతో పనిచేయాలి

విశాలాంధ్ర-చీరాలరూరల్: టీడీపీ సమన్వయ కమిటీ లోని ప్రతి ఒక్కరిని సమన్వయం చేసుకుంటూ సమిష్టిగా పని చేయాలని చీరాల నియోజక వర్గ తెదేపా ఇంఛార్జి ఎం ఎం కొండయ్య అన్నారు. తెదేపా కార్యాలయంలో సమన్వయ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓటరు వెరిఫికేషన్ లో గుర్తించిన అవకతవకలను వెంటనే అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి సరి చేయించాలన్నారు. 18 సంవత్సరముల వయస్సు నిండిన వారిని నూతన ఓటర్లుగా నమోదు చేయించాలని అన్నారు. బూత్ కమిటీ సభ్యులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలి అని అన్నారు. తెదేపా కార్యాలయంలో తనను కలిసిన నూతనంగా ఎన్నికైన చీరాల మండల బీసీ సెల్ అధ్యక్షులు అంగిరేకుల వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి క్రోసూరి శ్రీనివాస్ లను అభినందించారు. బాధ్యతగా పని చేస్తూ తెదేపా బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా పరిశీలకులు నాతాని ఉమామహేశ్వర రావు, సమన్వయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిది

విశాలాంధ్ర-చీరాల: పర్యావరణాన్ని రక్షించాల్సిన భాద్యత ప్రతి ఒక్కరిపై ఉందని జన విజ్ఞాన వేదికరాష్ట్ర నాయకులు కోట వెంకటేశ్వర రెడ్డి అన్నారు. శనివారం చీరాల గౌతమి కళాశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కోట వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సైన్స్ పై అవగాహన కలిగి ఉండాలని నిరూపించగలిగిన విషయాలని నమ్మాలన్నారు. పర్యావరణ సమస్య రాష్ట్రానికో దేశానికో సంబంధించినది కాదని ప్రపంచ వ్యాప్తంగా ఈ సమస్య ఉందని పర్యావరణాన్ని మనం కాపాడుకుంటే ప్రకృతి మనల్ని కాపాడుతుందన్నారు.ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా మొక్కలు నాటాలని విద్యార్థులకు సూచించారు.ప్రపంచ పర్యావరణన్ని పరిరక్షింపకపోతే ప్రపంచ మానవాళి మనుగడ రానున్న దశాబ్దలలో ప్రశ్నార్థకం అవతుందని పర్యావరణ పరిరక్షనకు బలమైన ప్రజా ఉద్యమం రావాలన్నారు.ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు వై .భాస్కరరావు ,గౌతమి విద్యాసంస్థల డైరెక్టర్ ఎంవి,మువ్వల శివ ప్రసాదరావు, జె గంగాధరరావు, ఎన్ వివి ప్రసాద్ రావు, కూరపాటి నారాయణ,షేక్ సుభానీ, ఏసుపాదము, భాస్కర్, జయరామిరెడ్డి, ఆవుల కల్యాణి, పుష్పరాజు తదితరులు పాల్గొన్నారు.

సుపరిపాలన అందిస్తున్న జగన్

విశాలాంధ్ర-వేమూరు: రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ప్రజలందరూ అండగా ఉండి మరోసారి ఆశీర్వదించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి డాక్టర్ మేరుగు నాగార్జున అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శనివారం పెరవలిపాలెం గ్రామంలో మంత్రి నాగార్జున ప్రజాప్రతినిధులు అధికారులు పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పొందిన లబ్దిని ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి నాగార్జున మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలన చేస్తున్నారని చెప్పారు. ప్రభుత్వానికి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు కుట్రలతో అసత్య ప్రచారాలు చేస్తున్నారన్నారు.వాలంటీర్ వ్యవస్థను తీసుకువచ్చి నేరుగా ఇంటివద్దకే సంక్షేమ పథకాలు అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విష్ణుమొలకల మైధిలిరాణి,ఎంపీపీలు యల్లమాటి మోహన్,జాలాది రూబేన్,ఎంపీటీసీ దాసరి శివపార్వతి, సొసైటీ అధ్యక్షుడు గాజుల భానుప్రకాశ్, వైస్ఎంపీపీ షేక్ బాజీ,పార్టీ నాయకులు బొల్లిముంత ఏడుకొండలు,మాజీఎంపీపీ విష్ణుమొలకల వెంకటరెడ్డియ్య, లంకా శ్రీను,గాజుల కృష్ణారావు, దున్నా మేరీస్ బాబు,సిబ్బంది పాల్గొన్నారు.

రివర్స్ పాలనతో రాష్ట్రం నాశనం

విశాలాంధ్ర-బల్లికురవ: ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టినప్పటి నుండి రాష్ట్రంలో రివర్స్ పాలన సాగుతోందని జగన్ పాలనలో అన్ని వ్యవస్థలు భ్రష్టుపట్టిపోయి పతనావస్థకు చేరుకున్నాయని అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ ధ్వజమెత్తారు.శనివారం బల్లికురవ మండలంలోని పలు గ్రామంలో పలు కార్యక్రమాలకు హాజరయ్యారు.ఈసందర్భంగా గొట్టిపాటి స్థానికులతో మాట్లాడుతూ ప్రమాణస్వీకారం రోజు నుంచే రివర్స్ పాలనతో ఆరంభించి రాష్ట్రాన్ని అధోగతి పాలుచేసిన జగన్ రివర్స్ టెండర్లుతో ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు.జెడ్‌ప్లస్ భద్రత వున్న చంద్రబాబు పై దాడి చేసేందుకు పోలీసులు సాయంతో సభను అడ్డుకునేందుకు చొరబడిన వైసీపీ కార్యకర్తల ముసుగులో ఉన్న గూండాల అకృత్యాలు రాష్ట్ర ప్రజలంతా చూస్తున్నారన్నారు.దాడిలో తీవ్రంగా గాయపడిన టిడిపి నేతలు,కార్యకర్తలపై రివర్స్‌గా వారిపైనే కేసులు నమోదు చేసే కుట్ర జరుగుతోందని గొట్టిపాటి ఆవేదన వ్యక్తంచేశారు.బాధితుల్ని బంధిస్తూ ముద్దాయిల్ని ముద్దుగా చూసుకుంటోన్న ఈ ఆఫీసర్లుకు అసలు సిసలు లా అండ్ ఆర్డర్ అంటే ఏంటో రాబోయే రోజుల్లో తెలుగుదేశంపార్టీ నేర్పిస్తుందని అన్నారు.ప్రతిపక్షనేత వెళ్లే మార్గంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత పోలీసులకు లేదా అని ప్రశ్నించారు.గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో 108 నియోజకవర్గాల్లో ఎదురైన ఘోరపరాభవాన్ని జీర్ణించుకోలేకే జగన్ రెడ్డి,పెద్దిరెడ్డి పుంగనూరులో టీడీపీఅధినేతను అడ్డుకునే ప్రయత్నం చేశారన్నారు.ఎన్నికలు ఎప్పుడు వచ్చినా రాష్ట్రంలో వైకాపాను తరిమికొట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని చంద్రబాబు సభలతో తేలిపోయిందన్నారు.ప్రజలు అటు నారా లోకేష్ యువగళం పాదయాత్రకు,ఇటు చంద్రబాబు కార్యక్రమాలకు భారీగా తరలివస్తున్నారంటే దానికి కారణం జగన్ రెడ్డి అవలంభిస్తున్న వైఖరి కారణమన్నారు.వచ్చే ఎన్నికల్లో చరిత్రగుర్తుండిపోయేలా ఘోర ఓటమిని జగన్ చవిచూడక తప్పదని ఎమ్మెల్యే గొట్టిపాటి స్పష్టం చేశారు.

చంద్రబాబు పర్యటన విజయవంతం చేద్దాం

వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధభేరి కార్యక్రమంలో భాగంగా ఈనెల ఒకటో తేదీ నుంచి ఆగస్టు10వ తేదీ వరకు నారా చంద్రబాబు నాయుడు ప్రాజెక్టులు సందర్శిస్తారన్నారు.ఆదివారం ఉదయం నెల్లూరు నుండి రోడ్డుమార్గాన బయలుదేరి మధ్యాహ్నం 1:30గంటలకు ఉమ్మడి ప్రకాశంజిల్లా మద్దిపాడు మండలంలోని గుండ్లకమ్మ ప్రాజెక్టు వద్దకు చేరుకుంటారు.అనంతరం 2గంటల నుండి 3గంటల వరకు ఆర్యవైశ్య సామాజిక భవనంలో మీడియా ప్రతినిధులతో మరియు ముఖ్య నేతల సమావేశం నిర్వహిస్తారన్నారు.3:00 గంటలకు ప్రాజెక్టును సందర్శించిన అనంతరం బహిరంగసభ ఉంటుందని ఒంగోలు,సంతనూతలపాడు, అద్దంకి నియోజకవర్గాలలోని తెదేపా నేతలు,కార్యకర్తలు,ముంపు గ్రామాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని గొట్టిపాటి పిలుపునిచ్చారు.

ఎమ్మెల్యే గొట్టిపాటి సుడిగాలి పర్యటన

విశాలాంధ్ర-బల్లికురవ: మండల పరిధిలోని పలు గ్రామాలలో శనివారం అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ సుడిగాలి చేశారు.బల్లికురవ గ్రామానికి చెందిన తెలుగుదేశంపార్టీ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు పావులూరి వీరకుమారి ఇటీవల మోకాలు శస్త్రచికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటుండగా వారి నివాసానికి వెళ్లి పరామర్శించరు.కొత్తమల్లాపాలెం గ్రామానికి చెందిన తంగిరాల నాగేశ్వరావు కుమారుడు మధుబాబు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా ఈరోజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మధుబాబు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.అంబడిపూడి గ్రామానికి చెందిన ఎండ్లూరి కోటిరాఘవులు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా కోటి రాఘవులు ఇంటికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్తితి గురించి అడిగి తెలుసుకున్నారు.కొమ్మినేనివారిపాలెం గ్రామానికి చెందిన వెలలచెరువు రామయ్య నూతన గృహప్రవేశానికి హాజరై శుభాకాంక్షలు తెలిపారు.అదే గ్రామానికి చెందిన ముద్దపాట్టి లక్ష్మీనారాయణ మోకాళ్ళకు ఆపరేషన్ చేయించుకోగా వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు.మల్లిపెద్ది హరిబాబు ఇటీవల గుండెపోటుతో మృతిచెందిగా వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యుల పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈయన వెంట మలినీడి గోవిందరావు,మండల తెలుగు యువత ధూళిపాళ్ల హనుమంత రావు, గుంటుపల్లి ఎంపీటీసీ ధూళిపాళ్ల పున్నారావు,మందలపు సుధాకర్, గొట్టిపాటి లక్ష్మయ్య గొట్టిపాటి శంకర్, ఏడుకొండలు ఉన్నారు.

దశదినకర్మకు హాజరైన ఎమ్మెల్యే బొల్లా

విశాలాంధ్ర-బల్లికురవ: మండల పరిధిలోని సోమవరపాడు గ్రామానికి చెందిన బొను బోయిన కోటేశ్వరరావు ఇటీవల మృతి చెందాడు. శనివారం కోటేశ్వరరావు దశదినకర్మకు వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మ నాయుడు హాజరై కోటేశ్వరరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించాడు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళులు అర్పించిన వారిలో బాపట్ల జిల్లా రైతు అధ్యక్షులు చింతల పేరయ్య,మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ శ్రీనువలీ,బండి గంగాప్రసాద్,కొండవర్దు సాంబయ్య తదితరులు ఉన్నారు.

ముర్రుపాలతో నవజాత శిశువుకు వ్యాధి నిరోధక శక్తి

విశాలాంధ్ర-నూజెండ్ల: శిశువులకు తల్లిపాలు ప్రకృతి ప్రసాదించిన అత్యుత్తమైన పోషకాహారం అని, బిడ్డకు మొదటి వ్యాధి నిరోధక టీకాగా తల్లిపాలు పనిచేస్తాయని ఆయుష్ వైద్యాధికారి ఆర్.శ్రీనివాస్ అన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాలపై శనివారం మండల ప్రజలకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయుష్ వైద్యాధికారి మాట్లాడుతూ సోమవారం నుంచి ఈ నెల 8వ తేదీ వరకు తల్లి పాల వారోత్సవాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి తల్లి కాన్పు అయిన గంటలోపు ముర్రుపాలు తాగించితే ఆ బిడ్డకు సహజ వ్యాధినిరోధక శక్తి వస్తుందని అన్నారు. బిడ్డలకు పాలు ఇచ్చే తల్లులకు రొమ్ము క్యాన్సర్ రాదని తెలిపారు. నెలలోపు శిశు మరణాలు జరగడానికి కారణమయ్యే శ్వాసకోశవ్యాధులు, కామెర్లు, డయేరియా వంటి రోగాలను ఎదుర్కొనే వ్యాధి నిరోధక శక్తి తల్లి పాలలోనే నవజాత శిశువుకు లభిస్తుందన్నారు. తల్లి పాలలో కల్తీ ఉండదని, అవి సులభంగా జీర్ణమవుతాయని, అంటు వ్యాధులు రాకుండా రక్షిస్తాయన్నారు. మొదటి మూడు నెలలు తల్లి అందించే పాలు పిల్లల ఎదుగుదలకు ఎంతో దోహదపడుతుందని, బాలింతలలో తల్లిపాల ప్రాధాన్యతపై విస్తృత అవగాహన కల్పించాలని ఆరోగ్య, ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ ఎస్సీ దేవి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

అధికారుల కృషి అభినందనీయం

విశాలాంధ్ర-ఫిరంగిపురం: ఉపాధి హామీ పథకం పనులు 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పనులను విజయంతంగా నిర్వహించడానికి అధికారుల కృషి అభినందనీయమని మండల ప్రత్యేకాధికారి గుంటూరు పి.డి. యం.యుగంధర్‌కుమార్ అన్నారు. మండలంలోని ఎంపిడివో కార్యాలయ ఆవరణలో ఉపాధి హామీ పథకం పనులపై 16వ విడత సామాజిక తనిఖీ ప్రజావేధిక శనివారం జరిగింది. మండలంలో 17 గ్రామ పంచాయతీల్లో వివిధ రకాల 1441పనులకు సంబంధించి సోషల్ ఆడిట్ సిబ్బంది రూపొందించిన సామాజిక తనిఖీ ప్రజా వేధికపై తనిఖీ వివరాలను వేధికపై వెల్లడించారు. ప్రజా వేధిక కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ కూలీ పనులు లేని ప్రతి ఒక్కరికి ఉపాధి హామీ పథకం ద్వారా పనులు కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మండలంలో 800మందికి కూలీ పనులు కల్పించి ఎలాంటి అవకతవకలు లేకుండా కృషి చేసిన ఉపాధి పనుల అధికారులను, సిబ్బందిని పి.డి. అభినందించారు. ఎంపిపి షేక్. షహెలా నర్గీస్, వైస్. ఎంపిపి గుమ్మడి చంద్రం, జిల్లా విజిలెన్స్ ఆఫీసర్ టి.విజయలక్ష్మీ పాల్గొన్నారు.